News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :121 | ఖమ్మం | బుధవారం, జూన్ 10, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## భారత రాజకీయాల్లో అజేయ శకం..

- నెహ్రూ రికార్డు బద్దలు.. ప్రధాని మోదీ భావోద్వేగ పోస్ట్!
- భారత రాజకీయ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం లిఖించబడింది
- సరిగ్గా 12 ఏళ్ల క్రితం 2014 మే 26న దేశ ప్రధానిగా సరికొత్త ప్రస్థానాన్ని ప్రారంభించిన నరేంద్ర మోదీ, నేడు అత్యంత అరుదైన చారిత్రక మైలురాయిని అధిగమించారు

# ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మహిళలకు గుర్తింపు



- సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మహిళాశక్తి సభ
- స్వయం సహాయక బృందాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- జెండా ఊపి ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన సీఎం
- స్వాతంత్ర్యం రాగానే మహిళలకు ఓటు హక్కు

హైదరాబాద్

మన సంస్కృతి, సంప్రదాయంలో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్న సీఎం రేవంత్ రెడ్డి మహిళాశక్తిని ప్రపంచానికి చాటిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుందని తెలిపారు. స్వయం సహాయక బృందాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేశారు. జెండా ఊపి ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సభలో పాల్గొని రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు గుర్తింపు ఉంటుందని అన్నారు. మహిళలతో పెట్టుకున్న ఎవరైనా అధికారంలో ఉంటారా అని ప్రశ్నించారు. మహిళలతో పెట్టుకున్నందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయిందని పేర్కొన్నారు. అందరికంటే ముందుంటామని మహిళలు నిరూపిస్తున్నారని, వ్యవసాయానికి ప్రాణవాయువు ఆడబిడ్డలని, ఆడబిడ్డ పుడితే మహాలక్ష్మి వచ్చిందని సంతోషపడే సంస్కృతి మనదని కొనియాడారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకొని పరిపాలన చేస్తున్నామని అన్నారు. అమెరికాలో మహిళలకు - మిగతా3లో

## రోడ్లు భవనాల శాఖ ఈఎన్‌సీ నివాసాల్లో ఏసీబీ సోదాలు

- భారీగా నగదు, బంగారం, వెండి స్వాధీనం
- ఆదాయానికి మించి ఆస్తుల ఆరోపణలపై ఆర్అండ్‌బీ ఈఎన్‌సీ నివాసాల్లో ఏసీపీ సోదాలు
- హైదరాబాద్, నిజామాబాద్ నివాసాల్లో తనిఖీలు
- భారీగా నగదు, బంగారం, వెండి, ఆస్తుల పత్రాలు స్వాధీనం

హైదరాబాద్

ఆదాయానికి మించి ఆస్తుల ఆరోపణలతో రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్ నివాసంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. హైదరాబాద్‌తో పాటు నిజామాబాద్ ప్రాంతాల్లో మొత్తం 15 చోట్ల ఏసీబీ తనిఖీలు కొనసాగిస్తోంది. ఇవాళ రాత్రి వరకు అవినీతి నిరోధక శాఖ అధికారుల సోదాలు కొనసాగే అవకాశం ఉంది. ఇవాళ ఉదయం 6 గంటల నుంచి ఏసీబీ అధికారులు బృందాలుగా విడిపోయి - మిగతా3లో




## టెర్రర్ నెట్‌వర్క్‌పై ఎన్ఐఏ నజర్

- హరియాణా, పంజాబ్‌లోని 18 చోట్ల సోదాలు
- నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) దూకుడు
- పాక్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాది షహజాద్ భట్టికి సంబంధించిన మూడు కేసుల్లో పంజాబ్, హరియాణాలో దాడులు
- పలు ఆధారాలు స్వాధీనం

## అయోధ్య రామమందిరానికి రూ.500 కోట్లకు పైగా విరాళాలు

- రోజుకు సగటున రూ.8 లక్షల ఆదాయం
- ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగినప్పటి నుంచి సుమారు 15 కోట్లకు పైగా ప్రజల ఆలయ సందర్శన
- ఒక్కో భక్తుడి నుంచి సగటున రూ.33 కంటే ఎక్కువ విరాళం



# సరికొత్త రాజకీయ సమీకణాలు

- పార్లమెంటులో 2/3 మెజార్టీ సాధించే దిశగా ఎన్డీఏ
- కీలక బిల్లుల ఆమోదానికి మోదీ సర్కార్ ప్లాన్?!
- టీఎంసీ ఎంపీల తిరిగుబాటుతో పాటు డీఎంకే ఎంపీల మద్దతు కోరే అవకాశం
- మోదీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వచ్చే వర్షాకాల సమావేశాల్లోనే మళ్లీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం




హైదరాబాద్

తమిళనాడు, పశ్చిమ బంగాల్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత దేశ రాజకీయాల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నారు. ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ ఎంపీల తిరుగుబాటు సరికొత్త సమీకరణాలకు తెరలేపింది. ఈ పరిణామాలు కేంద్రంలోని చీణాా ప్రభుత్వానికి భారీ ఊరటనిచ్చేలా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే మోదీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వచ్చే వర్షాకాల సమావేశాల్లోనే మళ్లీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇంకా 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' వంటి కీలక బిల్లులను ఆమోదించుకునేందుకు చర్యలు - మిగతా2లో

## దేశ భద్రతకు వ్యూహాత్మక సొరంగం

- జోజిలా టన్నెల్ చివరి బ్లాస్ట్ విజయవంతం
- ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో నిర్మిస్తున్న జోజిలా టన్నెల్‌లో తుది బ్రేక్‌థ్రూ పూర్తి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సమక్షంలో చివరి బ్లాస్టింగ్ నిర్వహణ
- ఇప్పటికే 85 శాతం పనులు





## రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించాం

- ధాన్యం సేకరణలో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేశామని ప్రకటన
- పక్క రాష్ట్రాలు తమ కన్నా తక్కువ కొన్నాయని వెల్లడి

## నార్త్ జనానికి దూరమౌతున్న కాంగ్రెస్

- ముఖ్యంగా ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన, కేంద్రం నుంచి వచ్చే నిధులు, పన్నుల పంపిణీలో జరుగుతున్న అసమానతలపై ఆయన ఎక్కుపెట్టిన విమర్శలు జాతీయస్థాయిలో హాట్ టాపిక్‌గా మారాయి.
- ఒక జాతీయ పార్టీ తరఫున ముఖ్యమంత్రిగా ఉంటూ ఇలాంటి ప్రాంతీయ సెంటిమెంట్‌ను, ముఖ్యంగా ఉత్తరాది వర్సెస్ దక్షిణాది వాదాన్ని లేవనెత్తడం వెనుక కాంగ్రెస్ పార్టీ మారుతున్న అంతర్గత రాజకీయ సమీకరణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.
- గత కొన్ని ఎన్నికల సరళిని పరిశీలిస్తే, ఉత్తరాది రాష్ట్రాలలో కాంగ్రెస్ ఆశించిన స్థాయిలో పుంజుకోలేకపోతోంది



హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇటీవల జాతీయ వేదికలపై దక్షిణాది ఆత్మగౌరవ వాదాన్ని అత్యంత అగ్రెసివ్‌గా వినిపిస్తూ దేశ రాజకీయాల్లో సరికొత్త చర్చకు తెరలేపారు. ముఖ్యంగా ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన , కేంద్రం నుంచి వచ్చే నిధులు , పన్నుల పంపిణీలో జరుగుతున్న అసమానతలపై ఆయన ఎక్కుపెట్టిన విమర్శలు జాతీయస్థాయిలో హాట్ టాపిక్‌గా మారాయి. మేము కేవలం పన్నులు చెల్లిస్తూ, ఢిల్లీకి సలాం కొట్టే ద్వితీయ శ్రేణి పౌరులం కాబోం అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కేవలం ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవేదన మాత్రమే కాదు.. ఒక దీర్ఘకాలిక రాజకీయ వ్యూహంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఒక జాతీయ పార్టీ తరఫున ముఖ్యమంత్రిగా ఉంటూ - మిగతా3లో

# రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించాం

ధాన్యం సేకరణలో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించామన్న పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రూ.35,077 వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. 65.91 లక్షల ఎకరాల్లో 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిందని, 52 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని కేంద్రం చెప్పిందని అన్నారు. 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు.

**53 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు**

దేశంలో పండే వరిలో 61 శాతం తెలంగాణలోనే ఉందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. పక్కరాష్ట్రం 25 లక్షల మెట్రిక్ టన్నుల వరి మాత్రమే కొనుగోలు చేసిందని, యాసంగి పంటలో పక్క రాష్ట్రాలు తమ కన్నా తక్కువ కొన్నాయన్నారు. ధాన్యం కొనుగోలు ద్వారా మహిళా సంఘాలు, పీఏసీలను బలపరుస్తున్నామన్నారు. మహిళా సంఘాల ద్వారా 53 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయించామని, రూ.171 కోట్లు మహిళా సంఘాలకు ఇచ్చామని వెల్లడించారు. పీఏసీల ద్వారా 90 లక్షల మెట్రిక్ టన్నులు




కొనుగోలు చేశామని వివరించారు.

**ఉన్న ప్రతి వరి గింజను కొనుగోలు చేశాం**

20.86 కోట్ల గోనె సంచుల్లో 18 కోట్లు మాత్రమే ఉపయోగించామన్న మంత్రి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఈ యాసంగి పంటలోనే ఎక్కువగా ధాన్యం సేకరించామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తమ కన్నా తక్కువ ధాన్యం సేకరించిందని, బీజేపీ పాలిత రాష్ట్రంలో కూడా ఇంత వరి సేకరణ చేయలేదన్నారు. పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రూ.1.35 లక్షల కోట్లు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో రైతులకు రూ.లక్ష కోట్లు ఇచ్చిందని తెలిపారు. వరి సేకరణలో కేంద్రం ఇచ్చిన టార్గెట్ కంటే బీఆర్ఎస్ ప్రభుత్వం తక్కువ కొనుగోలు చేసిందని పేర్కొన్నారు.

కేంద్రం ఇచ్చిన టార్గెట్ కంటే ఎక్కువగానే వరి సేకరించామని, రైతుల వద్ద ఉన్న ప్రతి వరి గింజను కొనుగోలు చేశామని పేర్కొన్నారు. తెలంగాణ నుంచి కొనుగోలు చేసే వరిని కేంద్రం ఏటా తగ్గిస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో వరి ఉత్పత్తి పెంచుతుంటే కేంద్ర మాత్రం కొనుగోలు చేయడం లేదని, కేంద్రం కోటా తగ్గించినా ఎంఎస్పీ ప్రకారం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. "దేశంలో పండే వరిలో 61 శాతం తెలంగాణలోనే ఉంది. పక్క రాష్ట్రం 25 లక్షల మెట్రిక్ టన్నుల వరి మాత్రమే కొనుగోలు చేసింది. యాసంగి పంటలో పక్క రాష్ట్రాలు, తెలంగాణ కన్నా తక్కువే కొన్నాయి. ధాన్యం కొనుగోలు ద్వారా మహిళా సంఘాలు, పీఏసీలను బలపరుస్తున్నాం. మహిళా సంఘాల ద్వారా 53 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయించాం. రూ.171 కోట్లు మహిళా సంఘాలకు ఇచ్చాం. పీఏసీల ద్వారా 90 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశాం"

# నార్త్ జనానికి దూరమౌతున్న కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

ఇలాంటి ప్రాంతీయ సెంటిమెంట్‌ను, ముఖ్యంగా ఉత్తరాది వర్సెస్ దక్షిణాది వాదాన్ని లేవనెత్తడం వెనుక కాంగ్రెస్ పార్టీ మారుతున్న అంతర్గత రాజకీయ సమీకరణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గత కొన్ని ఎన్నికల సరళిని పరిశీలిస్తే, ఉత్తరాది రాష్ట్రాలలో కాంగ్రెస్ ఆశించిన స్థాయిలో పుంజుకోలేకపోతోంది. అదే సమయంలో కర్ణాటక, తెలంగాణ వంటి దక్షిణాది రాష్ట్రాలు కాంగ్రెస్‌కు ప్రధాన ఆర్థిక, రాజకీయ వనరులుగా మారాయి. ఉత్తరాదిపై ఆశలు వదులుకోకపోయినా, తమకు పెట్టని కోటగా మారిన దక్షిణాదిని మరింత పటిష్టం చేసుకోవాలనే వ్యూహంలో భాగంగానే రేవంత్ రెడ్డి చేత కాంగ్రెస్ అధిష్ఠానం ఈ తరహా వాయిస్ వినిపిస్తోందని భావించవచ్చు. ఈ మొత్తం వ్యవహారంలో రేవంత్ రెడ్డి కేవలం తెలంగాణ ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా, దక్షిణాదిలో కాంగ్రెస్ పార్టీకి ఒక బలమైన పిల్లర్ గా రూపాంతరం చెందుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజన కేవలం జనాభా ప్రాతిపదికన జరిగితే, జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసినందుకు దక్షిణాది రాష్ట్రాలు రాజకీయ ప్రాధాన్యతను కోల్పోతాయని రేవంత్ రెడ్డి గణాంకాలతో సహా హెచ్చరిస్తున్నారు. ఈ మేరకు ఆయన తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వంటి ఇతర దక్షిణాది నేతలకు లేఖలు రాస్తూ అందరినీ ఏకం చేసే ప్రయత్నం చేయడం ద్వారా ప్రాంతీయ పార్టీల కంటే తానే ఈ వాదాన్ని బలంగా మోయగలనని నిరూపించుకుంటున్నారు. రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ మోడల్' అంటే 50% సీట్లను జనాభా ప్రాతిపదికన, మిగిలిన 50% సీట్లను ఆయా రాష్ట్రాల ఆర్థిక సహకారం ఆధారంగా కేటాయించాలనే డిమాండ్ ? ఆయన పొలిటికల్ మెచ్యూరిటీని చూపిస్తోంది. దీనివల్ల ఆయన కేవలం గుడ్డిగా కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం లేదని, ఒక నిర్మాణాత్మకమైన ప్రత్యామ్నాయాన్ని చూపిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇది అటు జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ ఇమేజ్‌ను దెబ్బతీయకుండా, ఇటు దక్షిణాది ప్రయోజనాలను కాపాడే సమతుల్య వ్యూహంగా ఉపయోగపడుతోంది. భవిష్యత్ రాజకీయాల కోణంలో చూస్తే, ఈ 'దక్షిణాది సెంటిమెంట్' రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంది. ఢిల్లీ



పాలకుల నిర్ణయాల వల్ల దక్షిణాది రాజకీయంగా అణగారిపోతుందనే భయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ప్రాంతీయ సెంటిమెంట్‌ను ఓట్లుగా మార్చుకునే ప్రయత్నం కాంగ్రెస్ చేయవచ్చు. అయితే, ఒక జాతీయ పార్టీగా కాంగ్రెస్‌కు ఈ వ్యూహం రెండు అంచుల కత్తి లాంటిదే. దక్షిణాదిలో ఈ వాదం మైలేజ్ ఇచ్చినప్పటికీ, ఉత్తరాది రాష్ట్రాలలో దీనివల్ల కాంగ్రెస్ మరింత రక్షణలో పడే ప్రమాదం ఉంది. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో దక్షిణాది హక్కుల కోసం పోరాడే ఒక 'ఫైర్ బ్రాండ్' లీడర్‌గా రేవంత్ రెడ్డి జాతీయ స్థాయిలో తన స్థానాన్ని పటిష్టం చేసుకుంటున్నారు.

మంత్రి పదవి ఇవ్వాలంటూ వినతులు

తెలంగాణకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు.. శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీంతో భేటీ అయ్యారు. వీరిలో ప్రముఖంగా మునుగోడు ఎమ్మెల్యే, ఫైర్ బ్రాండ్ నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉన్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన సుదీర్ఘ లేఖను రాహుల్‌గాంధీకి అప్పగించారు. తాను పార్టీకి ఎంత విధేయుడినో ఆయన వివరించారు. 15 పేజీల లేఖలో పలు వివరాలను ఆయన వెల్లడించినట్టు తెలిసింది త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందన్న చర్చల నేపథ్యంలో కోమటిరెడ్డి సహా.. సీనియర్ నాయకు లు రాహుల్‌తోభేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. వాస్తవానికి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నరేళ్లు పూర్తయ్యాయి. ఇప్పటికే ఒకసారి మంత్రివర్గాన్ని విస్తరించారు. అప్పట్లో అడ్లూరి లక్ష్మణ్ సహా.. మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు అవకాశం కల్పించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ముందు ఈ కూర్పు జరిగింది. అయితే.. ఇప్పుడు మరోసారి విస్తరించాలని చూస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఎప్పటి నుంచో మంత్రి పీఠంపై ఆశలు పెట్టుకున్న కోమటిరెడ్డి మంత్రి పీఠం కోసం విస్తృ తంగా ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రివర్గంలో సీటును ఆయన అత్యంత ప్రతిష్టాత్మకంగా కూడా భావి స్తున్నారు. గత ఆరు మాసాల నుంచి తన వ్యాఖ్యల ద్వారా మరింత వేడి పుట్టిస్తున్నారు. తనకు మంత్రి వర్గంలో ఎందుకు చోటివ్వరంటూ కోమటిరెడ్డి ప్రశ్నించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక, రాష్ట్ర నేతలతో పనికాదనుకున్న ఆయన.. నేరుగా ఢిల్లీ పెద్దలకే విన్నవించారు.

# ఖమ్మంలో దారుణం

# 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడి

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 12 ఏళ్ల బాలికపై ఓ నరరూప రాక్షసుడు దారుణానికి ఒడిగట్టాడు. చిన్నారిపై ఓ వ్యక్తి లైంగిక దాడికి పాల్పడి, ఆ తర్వాత భవనం నాలుగో అంతస్తు పైనుంచి తోసేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఖమ్మం 2వ పట్టణ పోలీసుల వివరాల ప్రకారం అదే పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ అపార్ట్‌మెంట్ వద్ద వృద్ధ దంపతులు కాపలా(వాచ్‌మెన్) పని చేస్తున్నారు. నెల రోజుల కిందట వారి 12 ఏళ్ల మనమరాలు వేసవి సెలవుల్లో ఇక్కడికి వచ్చింది. ఈ నెల 6వ తేదిన రాత్రి సమయంలో అపార్టుమెంటు పక్కన పడి ఉండటాన్ని ఆ దంపతులు గమనించారు. తీవ్రగాయాలతో స్పృహ లేకుండా ఉన్న బాలికను వెంటనే ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు. ఆ చిన్నారీ 8వ తేదీ సాయంత్రం స్పృహలోకి రాగానే అసలేం జరిగిందని తల్లిదండ్రులు అడగగా నిజం బయటపడింది. అదే అపార్టుమెంటులో ఓ వ్యక్తి తనపై లైంగిక దాడి చేశాడని నాలుగో అంతస్తు పైనుంచి కిందకు విసిరేశాడని చెప్పినట్లు ఏసీపీ రమణమూర్తి తెలిపారు.

**తీవ్ర గాయాలు**

ఈ నెల 6న వారి 12 ఏళ్ల కుమార్తెపై అదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న ఓ దుర్బుద్ధి కలిగిన వ్యక్తి లైంగిక దాడి చేశాడు. దీంతో భయపడిన బాలిక కేకలు వేసింది. ఆ చిన్నారిని నిందితుడు అపార్ట్‌మెంట్ నాలుగో అంతస్తు నుంచి కిందకు తోసేశాడు. దీంతో ఆ చిన్నారి కిందపడిపోయింది. వెన్నెముక, చేతులు, కాళ్లు, పక్కటెముకలకు తీవ్ర గాయాలయ్యాయి.




విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు ఆ బాలికను ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

**ఆలస్యంగా వెలుగులోకి**

బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడు అదే అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నాడు. అయితే ఈ నెల 6వ తేదీన బాలికపై లైంగిక దాడి జరగగా, అది ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసిన పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు. కేసు ప్రాథమిక దశలో ఉందని పూర్తి వివరాలు నిందితుడ్ని అరెస్టు చేసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీపీ రమణమూర్తి చెప్పారు.

"నిన్న మాకు ఒక ఫిర్యాదు అందింది. 12ఏళ్ల చిన్నారిని అదే అపార్ట్?మెంట్?లో ఉండే వ్యక్తి లైంగిక దాడి చేసి బిల్డింగ్? పై నుంచి తోసేశారని చెబితే ప్రాథమికంగా కేసు నమోదు చేయడం జరిగింది. తర్వాత బాధితురాలిని మెడికల్?, మెజిస్ట్రేట్? ముందు ప్రవేశపెట్టి, భరోసాలో స్టేట్?మెంట్, మెడికల్ సాక్ష్యాల ప్రకారం కేసును ఫైనలైజ్ చేస్తాం. ఈ ఘటన జూన్ 6వ తేదీన జరిగింది. రెండ్రోజుల నుంచి ఆ బాలిక స్పృహలో లేదు. నిన్న రాత్రి స్పృహలోకి వస్తే ఆమె తల్లికి విషయం చెబితే ఆమె వెంటనే పోలీస్? స్టేషన్?కు వచ్చి ఫిర్యాదు చేశారు. ఆ వెంటనే మేం పోక్సో సెక్షన్ల కింద కేసు నమోదు చేశాం. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉంది. బాధితురాలి వివరాలను ఎవరూ బహిరంగపరచవద్దు. అది సుప్రీంకోర్టు గైడ్?లైన్స్?కి విరుద్ధం. అలా చేసిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. నిందితుడిని 24 గంటల లోపు పట్టుకుంటాం. బాలిక పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది. నిందితుడు డ్రైవర్?గా పనిచేస్తున్నాడు. వయస్సు 45 వరకు ఉంటుంది. పూర్తి వివరాలు అరెస్టు తర్వాత వెల్లడిస్తాం" – రమణమూర్తి, ఖమ్మం టౌన్ ఏసీపీ

## ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మహిళలకు గుర్తింపు

-మొదటిపేజీ తరువాయి

ఓటు హక్కు వచ్చేందుకు వందల ఏళ్లు పట్టిందని, భారత్‌కు స్వాతంత్ర్యం రాగానే మహిళలకు ఓటు హక్కు ఇచ్చిన ఘనత నెహ్రూకి దక్కుతుందని తెలిపారు. దేశానికి తొలి మహిళా రాష్ట్రపతిని అందించిన ఘనత కాంగ్రెస్‌దేనని గుర్తు చేశారు.

**మహిళలకు రిజర్వేషన్ల బిల్లు**

బీజేపీ పార్టీ అధ్యక్ష పదవిని ఒక్కసారైనా మహిళలకు ఇచ్చారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొలి ఐదేళ్లలో ఒక్క మహిళకూ మంత్రి పదవి ఇవ్వలేదని విమర్శించారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులు ఇచ్చామని చెప్పుకొచ్చారు. స్థానిక ఎన్నికల్లో మహిళలకు రాజీవ్‌గాంధీ రిజర్వేషన్లు ఇచ్చారని, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లకు 2013లో సోనియాగాంధీ బిల్లు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.

**ఆర్టీసీకి రూ.10,500 కోట్లు చెల్లించాం**

ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మహిళలకు గుర్తింపు ఉంటుందని, మహిళలకు ఇవ్వాల్సిన రూ.4వేల కోట్ల సున్నా వడ్డీ నగదును చెల్లించలేదని, మహిళలతో పెట్టుకున్న ఎవరైనా అధికారంలో ఉంటారా? అని ప్రశ్నించారు. మహిళలతో పెట్టుకున్నందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయిందని తెలిపారు. మహిళల ఉచిత ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.10,500 కోట్లు చెల్లించామని స్పష్టం చేశారు.

**మహిళలను కోటీశ్వరులను చేస్తాం**

ఆడబిడ్డలు ఉచితంగా బస్సులో పక్క ఊరు వెళ్లి చదువుకుంటున్నారని, ఫ్రీ బస్సు వల్ల స్కూళ్లల్లో ఆడపిల్లల డ్రాపవుట్లు తగ్గాయని తెలిపారు. అంబానీ, అదానీలకు పోటీగా పెట్రోల్ బంక్‌లు, సోలార్ విద్యుత్‌ను రాష్ట్ర మహిళలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. త్వరలోనే జిల్లా మహిళా శక్తి భవనాలు నిర్మిస్తామని, హైటెక్‌సిటీ పక్కన రూ. వెయ్యి కోట్ల భూమిని మహిళా సంఘాలకు ఇచ్చామని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతి మహిళల చేతిలో ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన బతుకమ్మ చీరలను ఏనాడైనా మహిళలు కట్టుకున్నారా? అని అడిగారు. తమ ప్రభుత్వం ఇచ్చిన చీర కట్టుకుని మహిళలు ఈ సభకు వచ్చారని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే వరకు విశ్రమించనని స్పష్టం చేశారు.

## రోడ్లు భవనాల శాఖ ఈఎన్‌సీ నివాసాల్లో ఏసీబీ సోదాలు

-మొదటిపేజీ తరువాయి

సోదాలు నిర్వహించారు. ఆర్ అండ్ బీ శాఖ ఈఎన్?సీ మోహన్? నాయక్ నివాసం, కార్యాలయం, ఆయన బంధువుల ఇళ్లలో ఏకకాలంలో తనఖీలు చేపట్టారు. హైదరాబాద్‌లోని మియాపూర్ వసంత విహార్?లోని నివాసం, నిజామాబాద్ సహా 15 చోట్ల దాడులు చేశారు. ముఖ్యంగా ప్రభుత్వం నుంచి వచ్చే కాంట్రాక్టులను తన స్నేహితులు, బంధువులకే ఇచ్చారనే ఆరోపణలపై ఏసీబీ అధికారులు తనిఖీలు చేశారు.

**మొత్తం ఆస్తుల విలువ వందల కోట్లు**

మోహన్ నాయక్ నివాసంలో ఇప్పటి వరకు రూ.65 లక్షల నగదు, 10 గ్రాముల చొప్పున బరువున్న 15 బంగారు బిస్కెట్లు, బంగారం, వెండి లభించాయి. వీటితో పాటు హైదరాబాద్, నిజామాబాద్?లలో ఖాళీ స్థలాలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలను ఇప్పటి వరకు ఏసీబీ అధికారులు గుర్తించారు. మొత్తం ఆస్తుల విలువ వందల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

**నగదు, బంగారం సీజ్**

ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలపై మోహన్‌నాయక్ నివాసం, కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖకు చెందిన అనేక అనేక బృందాలు సోదాలు నిర్వహించాయని ఏసీబీ జాయింట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. హైదరాబాద్‌తోపాటు నిజామాబాద్‌లోనూ తనిఖీలు చేశామని వెల్లడించారు. నగదు, బంగారం, బంగారం బిస్కెట్‌లు సీజ్ చేసినట్లు వెల్లడించారు. ఆస్తుల పత్రాలు కూడా గుర్తించామని తెలిపారు. "ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలపై మోహన్‌నాయక్ నివాసం, కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖకు చెందిన అనేక అనేక బృందాలు సోదాలు చేశాయి. హైదరాబాద్?తోపాటు నిజామాబాద్ లోనూ తనిఖీలు చేశాం. నగదు, బంగారం, బంగారం బిస్కెట్?లు సీజ్? చేశాం. ఆస్తుల పత్రాలు కూడా గుర్తించాం"

## రానున్న రోజుల్లో ఎల్‌నినో మరింత తీవ్రరూపం

నైరుతి రుతుపవనాల్లో తగ్గనున్న వర్షపాతం

ఎల్‌నినో పరిస్థితులపై బులెటిన్ విడుదల చేసిన ఇన్‌కాయిస్ శాస్త్రవేత్తలు

తగ్గనున్న నైరుతి వర్షాలు – పర్యావరణానికి, మత్స్య పరిశ్రమకు నష్టం

సానుకూల ఉష్ణోగ్రతలు బలహీనపడి తటస్థ స్థితి



గత నెలలో పసిఫిక్ మహా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో వచ్చిన మార్పుల కారణంగా ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడ్డాయని, తాజాగా అవి తీవ్ర రూపం దాల్చాయని ఇన్‌కాయిస్ శాస్త్రవేత్తలు వెల్లడించారు. వచ్చే రోజుల్లో మరింత తీవ్రతరం అవుతాయని పేర్కొన్నారు. ఈ నెల నుంచి వచ్చే సంవత్సరం వరకు ఎల్‌నినో పరిస్థితులు కొనసాగుతాయని తెలిపారు.

**ఎల్‌నినో పరిస్థితులపై బులెటిన్ విడుదల**

హైదరాబాద్ నగరంలోని భారత జాతీయ మహా సముద్ర సమాచార సేవల కేంద్రం (ఇన్‌కాయిస్) ఎల్‌నినో పరిస్థితులపై సోమవారం తాజా బులెటిన్ విడుదల చేసింది. పసిఫిక్ మహా సముద్రం తూర్పు భూమధ్య రేఖ ప్రాంతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా పెరిగినట్లు భారత జాతీయ మహా సముద్ర సమాచార సేవల కేంద్రం స్పష్టం చేసింది.

**మత్స్య పరిశ్రమకు భారీ నష్టాన్ని కలిగిస్తాయి**

ఎల్‌నినో ఏర్పడిన సందర్భంలో మన దేశంలో రుతు పవనాలపై ప్రతికూల ప్రభావం ఉంటుందని ఇన్‌కాయిస్ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అత్యధిక వర్షపాతం నమోదు అయ్యే నైరుతి రుతు పవనాల్లో ఈసారి వర్షపాతం తగ్గుతుందని వెల్లడించారు. సముద్ర పర్యావరణానికి కూడా నష్టం కలుగుతుందని తెలిపారు. ఉత్తర హిందూ మహా సముద్రంలో తీవ్రమైన, దీర్ఘకాలిక సముద్ర ఉష్ణ తరంగాలు (మెరైన్ హీట్ వేవ్స్) ఏర్పడతాయని తెలిపారు. ఇవి సముద్ర పర్యావరణ సమతుల్యతను దెబ్బ తీస్తాయని, మత్స్య పరిశ్రమకు భారీ నష్టాన్ని కలిగిస్తాయని, పగడపు దిబ్బలను నాశనం చేస్తాయని వివరించారు.

**సానుకూల ఉష్ణోగ్రతలు బలహీనపడి తటస్థ స్థితి**

2024-26 మధ్య రెండు సంవత్సరాల్లో పసిఫిక్ మహా సముద్ర ఉష్ణోగ్రతలు అనేక మార్పులకు గురయ్యాయి. 2024 సంవత్సరం మే నెలలో అంతకుముందు ఉన్న సానుకూల ఉష్ణోగ్రతలు బలహీనపడి తటస్థ స్థితికి చేరుకున్నాయి. గత ఏడాది మే నుంచి నవంబర్ నెల మధ్య పశ్చిమ పసిఫిక్ ప్రాంతంలో సముద్ర అంతర్భాగంలో ఉష్ణోగ్రతలు దాదాపు 3 డిగ్రీల వరకు మారాయి. 2026 ఫిబ్రవరిలో పసిఫిక్ తూర్పు, మధ్య ప్రాంతాల్లో చల్లదనం తగ్గి, సముద్ర అంతర్భాగంలో ఉష్ణోగ్రత పెరగడం మొదలైంది. గత నెల 2026 పసిఫిక్ మహా సముద్రంలోని చల్లటి ఉష్ణోగ్రతలు పూర్తిగా మాయమై, ఉపరితల, అంతర్భాగ ఉష్ణోగ్రతలు 3 డిగ్రీల కంటే అధికంగా పెరిగాయి. ఇది మధ్య పసిఫిక్ ప్రాంతంలో పూర్తి స్థాయిలో ఎల్‌నినో దశ ప్రారంభమైందని సూచిస్తోంది.

# చింతకాని సొసైటీ సీఈఓ శ్రీనివాస్ కు ఘన సన్మానం

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల కేంద్రంలో ఉన్నటువంటి సహకార సంగం ద్వారా కొనుగోలు చేసిన దాదాపు తొమ్మిది లక్షల బస్తాలను సొసైటీ ద్వారా కాటాలు వేసి ఎగుమతి చేయడం జరిగింది.

చింతకాని మండలంలో కాట వేసిన ప్రతి గింజను లారీల ద్వారా గోదాం చేర్చి ప్రతి రైతు దగ్గర నుండి కాట వేసిన ప్రతి గింజను సకాలంలో లారీలు ద్వారా గోదాం కు చేర్చినారు.

ఎంతోఒత్తిడికి గురి అయిన వాటిని నేర్పుతో రైతులకు సేవలు అందించిన సీఈఓ శ్రీనివాస్ కు మండల నాయకులు రైతులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

రైతుల ముసుగులో కొంతమంది నాయకులు ఆటంకాలు సృష్టించినప్పటికీ ఎక్కడా కూడా వెనకడుగు వేయకుండా రైతులకు మేలు చేయడంలో సి ఈ ఓ శ్రీనివాసరావు సక్సెస్ అయ్యారని మండల నాయకులు కార్యక్రమంలో ప్రశంసించారు

ఈ కార్యక్రమంలో సంఘరైతులు చైర్మన్ శేఖర్ రెడ్డి మరియు చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, మండల అధ్యక్షులు కన్నెబోయిన గోపి కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, కొప్పుల గోవిందరావు నాన్నక కోటయ్య, మరియు సొసైటీ సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు



## జమ్మిచేడు జమ్ములమ్మ ఆలయ వసతి గృహ నిర్మాణానికి రూ. 20 లక్షల భారీ విరాళం

- దాతలను సన్మానించిన ఆలయ ఈఓ!!



**సీకే న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ :** జూన్ 09 నడిగడ్డ భక్తుల ఇలవేల్పుగా పేరుగాంచిన గద్వాల్ పట్టణ పరిధిలోని జమ్మిచేడు శ్రీ జమ్ములమ్మ పరశురామ స్వామి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం చేపట్టిన వసతి గృహ నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి.

ఈ నిర్మాణానికి గాను బెంగుళూరు పట్టణానికి చెందిన విశ్వనాథం కుటుంబ సభ్యులు 20 లక్షల భారీ విరాళాన్ని మంగళవారం జూన్ 09 ఆలయ అధికారులకు అందజేశారు.

ఈ సందర్భంగా విశ్వనాథం కుటుంబ సభ్యులు ఆలయాన్ని సందర్శించడం జరిగినది.

ఈ కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి పురేందర్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు ఆలయ మర్యాదలతో వారిని ఘనంగా సన్మానించి అమ్మవారి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాల ఖచ్చితత్వానికి ఓటర్ మ్యాపింగ్ సర్వే కీలకం : గోపి యాదవ్ చింతకాని మండల అధ్యక్షుడు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఓటర్ మ్యాపింగ్ సర్వే ప్రక్రియను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, బీఎల్ఏలు, జోన్ ఇన్‌చార్జులు రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహణ విధానం, ఓటర్ల వివరాల నమోదు, మ్యాపింగ్ ప్రక్రియ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ జాబితాలు తప్పులు లేకుండా, ప్రతి అర్హుడైన ఓటరు పేరు నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గోపి యాదవ్ సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అందువల్ల ఓటర్ జాబితాల ఖచ్చితత్వానికి ఓటర్ మ్యాపింగ్ సర్వే ఎంతో కీలకమని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి, ఉప సర్పంచ్ గాదె రామారావు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తూము అంజయ్య, జోనల్ ఇన్‌చార్జ్ ఆలస్యం బసవయ్య, ఎస్కే కాసిం, తూము కోటేశ్వరావు, టి. యాదయ్య, కే. సీతారామయ్య, సీహెచ్. సత్యం, కొర్లపాటి అంజయ్య, బి. చిన్నపుల్లయ్య, పి. శ్రీనివాస్, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువులలో జబ్బ వాపు, గొంతువాపు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో పాల్గొన్న...

**సి కె న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలో ఉచిత గొంతు వాపు,జబ్బ వాపు వ్యాధి నివారణ టీకాలు శిబిరం గ్రామ సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి,డాక్టర్ ఉష తో కలిసి మంగళవారం ప్రారంభించారు...పాల్వాయిపశు వైద్య అధికారిని డా. ఉష మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు ప్రధానంగా వచ్చే వ్యాధులు–గేదెలలో గొంతువాపు మరియు గో జాతి పశువులలో జబ్బ వాపు

గొంతువాపు వ్యాధి ఎక్కువగా గేదెలలో వస్తుందని,ఈ వ్యాధిని గురకవ్యాధి అని కూడా అంటారు,గొంతువాపు వ్యాధి లక్షణాలు 104–106 జ్వరం,కళ్ళు ఎర్రబడి నీరు కారటం,గొంతు పై భాగాన మెడ కింద వాపు, శ్వాస పీల్చేటప్పుడు పశువులు ఆయాసపడతాయి.జబ్బా వాపు వ్యాధి లక్షణాలు బలంగా ఆరోగ్యంగా ఉన్న గోజాతి పశువులలో ఎక్కువగా వస్తుంది.

జబ్బా మరియు తొడ కండరాల పైన వాపు కనపడుతుంది.

కావున పశుపోషకులు ముందస్తు జాగ్రత్తగా వ్యాధి నివారణ టీకాలు వేయించాలి అన్నారు.సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులపై పశు యాజమానూలు అప్రమత్తంగా ఉండి రోగాల భారీ నుండి తమ పశువులను కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 52 గో జాతి పశువులు,20 గేదెల లో టీకాలు వేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పశు వైద్య



సిబ్బంది మధు,సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ లక్ష్మీనరసింహ,ఓం శంకర్ ఉల్వ నర్సింహా,కుర్వ నర్సింహా, శ్రీశైలం, రమేష్,రంగస్వామి గ్రామస్తులు,పశు పోషకలు పాల్గొన్నారు..

## సారపాకలో ఘోర రోడ్డు ప్రమాదం.. యువకుడు మృతి...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూన్ 09,**

సారపాక ప్రగతి స్కూల్ సమీపంలోని చందు బజార్ మెయిన్ రోడ్డులో విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇరవెండి రోడ్ వైపు నుంచి వస్తున్న మట్టి సదును చేసే డోజర్ (బుల్) వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం.

స్థానిక సమాచారం ప్రకారం, ఓ ఫంక్షన్‌కు హాజరై తిరిగి వస్తున్న తండ్రి చెలికాని ప్రవీణ్ (43), కుమారుడు చెలికాని గణేష్ (16) ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ప్రవీణ్‌కు తీవ్ర గాయాలు కాగా, గణేష్‌ను ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలుస్తోంది.

యువకుడి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. ప్రమాదానికి గల కారణాలు, పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. పూర్తి వివరాలు అధికారికంగా వెలువడాల్సి ఉంది.

## జములమ్మ దేవాలయ పరిసరాలలో హలాల్ నిషేధించి జట్కా పద్ధతి ప్రవేశపెట్టాలి : విశ్వహిందూ పరిషత్ -- బజరంగ్ దళ్




**సీకే న్యూస్ ప్రతినిధి గద్వాల్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీ జములమ్మ దేవాలయంలో జంతు బలుల విషయంలో హలాల్ విధానాన్ని నిషేధించి, సంప్రదాయ జట్కా పద్ధతిని అమలు చేయాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు మంగళవారం దేవాలయ ఈవో పురేందర్ గారికి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామదేవతల ఆరాధనలో భాగంగా అనాదిగా కొనసాగుతున్న హిందూ సంప్రదాయాలను పరిరక్షించడం అవసరమని పేర్కొన్నారు. జములమ్మ అమ్మవారి ఆలయ పరిధిలో జరిగే జంతు బలులు హిందూ ఆచార వ్యవహారాలకు అనుగుణంగా సంప్రదాయ జట్కా పద్ధతిలోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

అలాగే భక్తుల మనోభావాలు, దేవాలయ సంప్రదాయాలు మరియు స్థానిక ఆచారాలను గౌరవిస్తూ ఆలయ పరిసరాలలో హలాల్ విధానాన్ని అనుమతించకుండా తగిన చర్యలు చేపట్టాలని ఈవోకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలపై చర్యలు తీసుకోవాలి...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 09,**


ఇన్‌స్టాగ్రామ్‌లో అనుమతి లేకుండా ఫోటోలు పోస్టు చేసి, భద్రాచలం గ్రామ పంచాయతీ పాలకమండలి ఆరు నెలల పరిపాలనపై తప్పుడు ప్రచారాలు, అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పాలకమండలి సభ్యులు డిమాండ్ చేశారు.

మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో భద్రాచలం గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు ఫిర్యాదు చేశారు. "బిసిఎం ముచ్చట్లు"అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో అనుమతి లేకుండా ఫోటోలు పోస్టు చేయడంతో పాటు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా పోస్టులు పెడుతున్నారని పేర్కొన్నారు.

సంబంధిత ఇన్‌స్టాగ్రామ్ పేజీ నిర్వాహకులతో పాటు, దుర్భాషలాడుతూ కామెంట్లు చేసిన వ్యక్తులపై భారతీయ న్యాయ సంహిత( బి ఎన్ ఎస్) మరియు ఐటీ చట్టం ప్రకారం విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అభ్యంతరకర పోస్టులను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

భద్రాచలం గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు, వార్డు సభ్యులు మరియు సంబంధిత ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మత్కేపల్లి వ్యవసాయ మర్కెట్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారిలి సిపార్సుతొ మంజూరయిన జగన్నాధపురం రైతు వేదిక నుండి మత్కేపల్లి-- పందిళ్ళపల్లి పీఆర్ రోడ్డు వరకు వయా నూతన వ్యవసాయ మార్కెట్ రూ.4.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న దీ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన జంగిల్ క్లియరెన్స్ పనులను మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు.

ఈ సందర్భంగాఇాపీజ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులే పునాది అని . ఈ బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చి ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుంది అని అలాగే వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభతరమై ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.

ఈ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు కి గ్రామ రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జగన్నాధపురం గ్రామ సర్పంచ్ తాళ్లూరు స్వప్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, మత్కేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు బోలికొండ రామారావు, తాళ్లూరి రమేష్, నర్సింశెట్టి చలమయ్య, తాడుకూరి సతీష్, బండారుపల్లి వెంకటప్పయ్య, మెట్టెల రమేష్, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని గ్రామ శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ నియామకం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

చింతకాని గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధి, పరిపాలనను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి ఆదేశాల మేరకు మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల తో చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు ప్రోత్సాహంతో... గ్రామ శాఖ అధ్యక్షుడు అబ్దుల్ మసీద్ సహకారంతో..శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

ఆలయ కమిటీ చైర్మన్‌గా శ్రీ ఎండపల్లి శ్రీనివాసరావుని
ధర్మకర్తలుగాకొమ్మినేని రామారావు, బండి తిరపయ్య,
పెద్ద గొండ్ల వెంకటనారాయణ, తూము బిక్షం, పగిడిపల్లి నవత,
కోడవ కంటికంటి రాంబాబు,
నియమించడం పట్ల గ్రామ ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ధర్మకర్తల నియామకంతో ఆలయ పరిపాలన మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా కొనసాగుతుందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ పుణ్యక్షేత్రంలో నిత్యపూజలు, ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాలు, ఆలయ అభివృద్ధి పనులు మరింత వేగవంతం కావడానికి ఈ కమిటీ కృషి చేయనుంది. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ ఆస్తుల పరిరక్షణ, ఆధ్యాత్మిక కార్యక్రమాల విస్తరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనుంది.

తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉందని ఈ నియామకాల ద్వారా మరోసారి స్పష్టమైంది.

## మొగిలిపాక గ్రామంలో పారదర్శకంగానే ఇందిరమ్మ ఇండ్లను ఇండ్లు లేని లబ్ధిదారులకు కేటాయించడం జరిగింది.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి.









**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 8.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న మొగిలిపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పారదర్శకంగానే అసలైన నిరుపేదలకే కేటాయించడం జరిగిందని, అధికారులు గ్రామంలో ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ పారదర్శకంగానే సర్వే చేసి ఇండ్లు లేని అసలైన నిరుపేదలను గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి కేటాయించడం జరిగిందని, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో సహకారంతో గ్రామంలో 18 ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ కావటం జరిగిందని, ఇందులో 14 ఇండ్లు దాదాపు పూర్తి అయ్యాయని, గృహప్రవేశానికి రెడీ అయ్యాయని, రెండు ఇండ్లు బీస్మెంటు వరకు పూర్తిఅయినాయి, రెండు ఇండ్లు క్యాన్సల్ అయి మళ్ళీ వచ్చినాయిని ఇందులో ఎలాంటి సందేహము లేదని, ఎలాంటి రాజకీయ నాయకుల ప్రమేయం లేదని,మండల అధికారుల ప్రమేయం ఒత్తిడి లేదని, న్యాయబద్ధంగానే పారదర్శకంగానే లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కంప్లీటుగా కట్టుకుని గృహప్రవేశానికి రెడీ గా ఉన్న లబ్ధిదారులు సయ్యద్ హిమాంబి, షేక్ షరీఫ్, మర్ల శ్రీశైలం, వీరు గృహప్రవేశానికి రెడీ అయి ఉన్నారని, టిఆర్ఎస్ కార్యకర్తలు కొందరు గ్రామ పెద్దలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వాశీ ఎదుగుదల ఓర్వలేక ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని, ఇకనైనా నిజం తెలుసుకొని మాట్లాడాలని, మీడియా ద్వారా మాట్లాడుతూ తెలిపినారు.

## భవన కార్మికులకు శాపంగా మారిన భద్రాచలం గోదారి ఇసుక.....

- అల్లాడి పాల్ రాజ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 09,** భద్రాచల పట్టణంలో భవన కార్మికులకు శాపం గా ఇసుక దొరకక, పనులు లేక వలస కూలీలుగా మారే పరిస్థితి దాపురించిందని, చుట్టూ గోదావరి ఇసుక అందుబాటులో ఉన్న పాలకుల విధానాల వల్ల ఇసుక అందని ద్రాక్షలా మారిందని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌలు రాజ్ దుయ్యబట్టారు. ఎమ్మెల్యే, ఎంపీ ప్రజాప్రతినిధులు ఉన్న కూడా సమస్యను పరిష్కరించడంలో విఫలం అయ్యారని అన్నారు. భద్రాచలం గోదావరిలో ఇసుక ఉండి కూడా సామాన్యులకు ఇసుక దొరికే పరిస్థితి లేదని, ఇసుక మాఫియా చేతుల్లో పడి ఇసుక బడా భవనాల నిర్మాణం కోసం హైదరాబాద్ పైన మై పోతుందని ఆవేదన వ్యక్తపరిచారు.. భద్రాచలంలో ఇసుక లేక భవన నిర్మాణ కార్మికులు కుటుంబాన్ని పస్తులతో ఉంచుతున్నారని, భవన నిర్మాణ కార్మికులకు రోజు పని ఉండాలంటే, వారి కుటుంబాలు పస్తులు లేకుండా జీవించాలంటే ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్నికి కోరారు చేశారు. లేనిపక్షంలో మాలమహానాడు ఆధ్వర్యంలో దశలవారి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# కల నెరవేరిన వేళ!



- ఆధ్యాత్మికతలో తుమ్మల మార్క్!
- భద్రాద్రిలో రామయ్య దేవాలయ పునర్నిర్మాణం, ఖమ్మంలో టీటీడీ టెంపుల్ కి శ్రీకారం
- మరో తిరుమలగా వర్ధిల్లనున్న ఖమ్మం గుమ్మం
- ఖమ్మం పౌర సమితి ఆధ్వర్యంలో తుమ్మలకు కృతజ్ఞతలు

**సి కె న్యూస్ ప్రతినిది:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానాన్ని తలపించేలా ఆ కలియుగ దైవం వేంకటేశ్వరుడుని ఖమ్మంలో కొలువుదీర్చడం సాధారణ విషయమా.? ఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ ఖమ్మంలో టీటీడీ దేవాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఖమ్మం పౌరసమితి పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తుమ్మల స్వగ్రామమైన గండుగులపల్లికి ఖమ్మం పౌర సమితి అధ్యక్షుడు, మహాత్మా గాంధీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో వెళ్లిన బృందం మంత్రి తుమ్మలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఖమ్మం అల్లీపురంలో తిరుమల తిరుపతి దేవస్థాన ఆలయ నిర్మాణానికి 20 ఎకరాల భూమిని కేటాయించి ఆ కలియుగ వెంకటేశ్వరుడిని ఖమ్మంలో ప్రతిష్టింపజేయడంలో కృతకృత్యులైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల పేరు ప్రతిష్టలు ఈ జిల్లా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖితమవుతాయని ఈ సందర్భంగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ వ్యాఖ్యానించారు. భద్రాద్రి జిల్లా విడిపోయి ఎంతో చరిత్రాత్మక నేపథ్యం కలిగిన శ్రీ సీతారాముల దేవస్థానం ఖమ్మానికి దూరమైన నేపథ్యంలో చెప్పుకోదగిన దేవస్థానం జిల్లాలో లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈక్రమంలో మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ తీసుకుని తిరుపతిలో కలియుగ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని తలపించేలా ఖమ్మం నగరంలో ఆ శ్రీనివాసుడి టెంపుల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం గొప్ప పరిణామం అని హర్షం వ్యక్తం చేశారు. దీంతో ఖమ్మం నగరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటుందని అభిలషించారు. తుమ్మల సారథ్యంలోనే భద్రాద్రిలో రామయ్య దేవాలయ పునర్నిర్మాణం ప్రారంభం అవ్వడం, ఖమ్మంలో కలియుగ దైవం వేంకటేశ్వరుడుని కొలువుదీర్చుకోవడం శుభ పరిణామం అన్నారు. తెలంగాణ రాష్ట్రానికే తలమానికమైన దేవాలయాన్ని ఖమ్మం నగరంలో నిర్మించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి 20 ఎకరాల భూమిని మంజూరు చేయించి తిరుమల తిరుపతి దేవస్థాన కమిటీకి అప్పగించిన ఘనతను మంత్రి తుమ్మల అందిపుచ్చుకున్నారని కొనియాడారు. ఆ తిరుమల తిరుపతి వేంకటేశుని కృపా కటాక్షాలు మంత్రి తుమ్మలకు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలతో ఆయన నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. అలాగే రఘునాథపాలెంలో ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి భూమి కేటాయించి లక్షలాది మంది పేద పిల్లలకు నిత్యాన్నదాన పథకానికి శ్రీకారం చుడుతున్న తుమ్మల పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పౌరసమితి పాలకవర్గ సభ్యులు గోళ్ల రాధాకృష్ణమూర్తి, మాశెట్టి వరప్రసాద్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతాచందర్రావు, కార్యవర్గ సభ్యులు పాల్వాయి వేంకటేశ్వరరావు, చారుగుండ్ల లక్ష్మి నరసింహ మూర్తి, పాల్వాయి సీతయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, కార్యదర్శి పెండ్యాల విజయ భాస్కర్, పొలిటికల్ కమిటీ వైస్ చైర్మన్ నూకల శ్రీనివాస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య నాయకులు వజనేపల్లి చక్రధర్ తో పాటు ప్రముఖులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ : మంత్రులు పొంగులేటి, తుమ్మల



**కరుణగిరి, చెరువు మాదారం నూతన డీసీసీబీ శాఖల ప్రారంభం**

**రూ. 20 వేల కోట్ల రుణమాఫీతో రైతులకు అండగా నిలిచాం**

**సి కె న్యూస్ ప్రతినిది ఖమ్మం** : రైతులు, స్వయం సహాయక సంఘాలు, గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి కరుణగిరి డిసిసిబి బ్రాంచిని వరంగల్ క్రాస్ రోడ్డులో, నేలకొండపల్లి మండలం చెరువు మాదారం డిసిసిబి బ్రాంచిని చెరువు మాదారం గ్రామంలో మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., సీపీ సునీల్ దత్‌లతో కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. ?ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... ప్రైవేట్, కమర్షియల్ బ్యాంకులతో పోటీగా డీసీసీబీ శాఖలు ఆధునిక ఆర్థిక సేవలు అందిస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం డీసీసీబీ రూ. 5 కోట్ల లాభాలను ఆర్జించిందని కలెక్టర్ పేర్కొన్నారు.

## భావితరాల ఆకాంక్షలకు అనుగుణంగానే అడుగులు

- స్థిరమైన, పర్యావరణహిత పారిశ్రామికవృద్ధికి ప్రాధాన్యం
- పారిశ్రామికవేత్తలు పెట్టుబడిదారులు కాదు.. రాష్ట్ర ప్రగతిలో కీలక భాగస్వాములు
- 'ఎఫ్ టీసీసీఐ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2026' ప్రదానోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



**సి కె న్యూస్ ప్రతినిది:** భావితరాల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేలా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్(ఎఫ్ టీసీసీఐ) ఆధ్వర్యంలో మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన 'ఎఫ్ టీసీసీఐ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2026' ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఐటీ, లైఫ్ సైన్సెస్ నుంచి మ్యానుఫ్యాక్చరింగ్, డీప్-టెక్ వరకు తెలంగాణను దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన వృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. పరిశ్రమ 4.0 విప్లవంలో భాగంగా దూసుకొస్తున్న ఆటోమేషన్, డీప్-టెక్ సవాళ్లను ఎదుర్కొనేలా రాష్ట్రంలో కాంప్రహెన్సివ్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అదే సమయంలో... భవిష్యత్తు తరాలకు మేలు జరిగేలా స్థిరమైన, పర్యావరణహిత పారిశ్రామిక వృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పారిశ్రామికాభివృద్ధి అనేది కేవలం భూమి, మూలధనంపైనే కాకుండా... మేధో సంపత్తి, నాలెడ్జ్ ఎకానమీ ఆధారంగానే సాధ్యమవుతుందన్నారు. అందుకు... పరిశ్రమల అవసరాలకు, విద్యాసంస్థల శిక్షణకు మధ్య ఉన్న స్కిల్ గ్యాప్ ను పూడ్చాల్సిన అవసరముందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణను స్కిల్ క్యాపిటల్ గా మార్చాలనే సంకల్పంతో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను తీసుకొచ్చి... ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతోనే ముందుకెళ్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధిని కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా... రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలను మరింత ప్రోత్సహించేందుకు దేశంలోనే తొలిసారిగా ప్రత్యేక 'ఎంఎస్ఎంఈ పాలసీ'ని తీసుకొచ్చామన్నారు. పారిశ్రామికవేత్తలకు 2017 నుంచి చెల్లించాల్సిన పెండింగ్ సబ్సిడీలను దశలవారీగా చెల్లిస్తున్నామన్నారు. అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకునే కనీస వేతనాలను నిర్ణయించామన్నారు. పారిశ్రామికవేత్తలను మేం కేవలం పెట్టుబడిదారులుగా మాత్రమే చూడటం లేదని... రాష్ట్ర ప్రగతిలో కీలక భాగస్వాములుగా భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి పారిశ్రామికవేత్తలిచ్చే సలహాలు, సూచనలను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సరికొత్త ఆవిష్కరణలతో ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఎఫ్ టీసీసీఐ ప్రతినిధులు రవి కుమార్, కేకే మహేశ్వరీ, శ్రీనివాస్ గరిమెల్లా, భాస్కర్ రెడ్డి, అనిల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు స్థల ఉద్యమానికి బీఆర్ఎస్ అండ



**ప్రజలకు అనువైన స్థలం కోసం కలెక్టర్‌కు వినతి**

**సికె న్యూస్ ప్రతినిధి గద్వాల్**

జిల్లా కోర్టు నిర్మాణానికి ప్రజలకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలనే డిమాండ్‌తో గద్వాల న్యాయవాదుల సంఘం చేపడుతున్న ఉద్యమానికి బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని ఆ పార్టీ నేత బీఎస్ కేశవ్ హామీ ఇచ్చారు. మంగళవారం సాయంత్రం అసోసియేషన్ సభ్యులు ఆయనతో సమావేశమై గత మూడేళ్లుగా జిల్లా కోర్టు స్థల అంశంలో చోటు చేసుకున్న పరిణామాలను వివరించారు.

దీనిపై స్పందించిన బీఎస్ కేశవ్, పార్టీ ముఖ్య నాయకులతో చర్చించి గద్వాల పట్టణ సమీపంలో ప్రజలకు అనువైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు.

## ఇసుక అక్రమ దందాల్లో కీలక నిందుతుడు అరెస్ట్:

వైరా ఏ సి పి సారంగపాణి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఆంధ్రప్రదేశ్ నుండి ఖమ్మం జిల్లాకు అక్రమంగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న కీలక నిందితుడిని చింతకాని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు వైరా ఏసీపీ సారంగపాణి తెలిపారు.

జూన్ 5 న ఆంధ్రప్రదేశ్‌లోని కంచికచర్ల ప్రాంతం నుండి అక్రమంగా టిప్పర్ల ద్వారా ఖమ్మంకు ఇసుక అక్రమంగా తరలిస్తూ.. రోడ్డు ప్రమాదానికి గురి చేసి చింతకాని మండలానికి చెందిన మాతంగి నాగరాజు (34) మృతి కారణమయిన ఘటన విషయం తెలిసిందే.

ఖమ్మం నుండి బైక్‌పై వస్తున్న నాగరాజును, బోనకల్ వైపు నుండి ఖమ్మంకు అతివేగంగా వస్తున్న ఇసుక టిప్పర్ ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్‌ను పోలీసులు రెండు రోజుల క్రితం అరెస్ట్ చేశారు.

ఈ కేసు విచారణలో భాగంగా...ఆంధ్రప్రదేశ్ నుండి ఖమ్మంకు అక్రమంగా ఇసుక రవాణా నిర్వహిస్తున్న ప్రధాన నిర్వాహకుడిగా గుర్తించిన నిందుతుడు ఖమ్మం నగరం, రమణగుట్ట ప్రాంతానికి చెందిన దేవేందర్, వయస్సు 35 సం,లారీ యజమాని అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించిందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని కొందరు వ్యక్తులు ఆసరాగా తీసుకొని అక్రమంగా తెలంగాణ రాష్ట్రానికి తరలించి అధిక ధరలకు విక్రయిస్తూ.. ధనార్జనే లక్ష్యంగా వ్యవస్థీకృత నేరాలు పాల్పడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న నిందుతులపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.

వైరా డివిజన్లో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ఎలాంటి అక్రమ రవాణాకి ఆస్కారం లేదని పోలీస్ తనిఖీలు ముమ్మరం చేస్తామన్నారు. ధనార్ధన లక్ష్యంగా ఇలాంటి వ్యవస్థీకృత నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, సస్పెక్ షీట్ ఓపెన్ చేస్తామని ఏసీపీ హెచ్చరించారు.

## చింతకాని నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ జి నరేష్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని ఎస్ఐగా జి నరేష్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు ఇప్పటివరకు ఎస్ఐగా పని చేసిన వీరేందర్ హెడ్ క్వార్టర్ కు రిపోర్టు చేయవలసిందిగా సీపి ఆదేశాలు జారీ చేశారు నరేష్ ఇప్పటివరకు రఘునాధపాలెం ఎస్సైగా పనిచేస్తున్నారు. మంగళవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ శాంతి భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ప్రజలంతా ధైర్యంగా సమస్యల విషయంపై తనని కలవచ్చు అన్నారు. అక్రమ ఇసుక రవాణా, రేషన్ బియ్యం వంటి అక్రమ వ్యాపారాలపై ఉక్కు పాదం మోపుతాను అన్నారు.

## 'సీట్ చోరీ'తో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ

- మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ అప్రజాస్వామ్యం
- బీజేపీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- బీజేపీ కుట్ర రాజకీయాలకు మరో నిదర్శనం
- న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం
- ప్రజాస్వామ్యం గొంతు నొక్కే ప్రయత్నం బీజేపీ చేస్తుంది
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**సి కె న్యూస్ హైదరాబాద్:**మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను తిరస్కరించడం ప్రజాస్వామ్య విలువలను కాలరాసే చర్య అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ బీజేపీ మరోసారి తన అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని ఆయన విమర్శించారు.
ఇప్పటికే దేశవ్యాప్తంగా 'వోట్ చోరీ', 'ఎస్ఐఆర్' వంటి వివాదాస్పద చర్యలకు పాల్పడిన బీజేపీ, ప్రజల హక్కులతో చెలగాటం ఆడుతుందని. ఇప్పుడు మరో హేయమైన చర్య 'సీట్ చోరీ'కి కూడా తెరలేపిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. ప్రజల మద్దతుతో గెలవలేని పరిస్థితిలో ప్రత్యర్థులను కుట్రపూరితంగా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తోందని అన్నారు.
మీనాక్షి నటరాజన్‌పై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని, అయినప్పటికీ ఆమె నామినేషన్‌ను తిరస్కరించడం వెనుక రాజకీయ దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక అభ్యర్థిపై జరిగిన అన్యాయం మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య హక్కులపై జరిగిన దాడి అని అన్నారు.
ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్‌ను కలిసి తమ అభ్యంతరాలను తెలియజేయడానికి ప్రయత్నించగా అడ్డుకోవడం మరింత ఆందోళన కలిగించే అంశమని మంత్రి అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసే చర్యలు దేశానికి మంచివి కావన్నారు.
మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజల గొంతుకలను అణచివేసే ప్రయత్నమేనని, భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఇది ఒక చీకటి రోజుగా నిలిచిపోతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.
ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఈ చర్యను ఖండించాలని పిలుపునిచ్చారు.
ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తుందని, న్యాయం జరిగే వరకు రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటం కొనసాగిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

## విజయవంతంగా ఫిట్‌ఫార్ములా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ -- ఎడిషన్ 2



**సి కె న్యూస్ క్రీడా ప్రతినిధి** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ సహకారంతో ఫిట్‌ఫార్ములా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ -- ఎడిషన్ 2 ను జూన్ 7న గచ్చిబౌలి స్టేడియంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 250 మంది ఈతగాళ్లు పాల్గొని క్రీడాస్ఫూర్తి, ఫిట్‌నెస్, సమానత్వం మరియు పోటీతత్వాన్ని చాటిచెప్పారు.
ఈ ఏడాది ఛాంపియన్‌షిప్‌లో ప్రత్యేక ఆకర్షణగా హైదరాబాద్ నగరంలో తొలిసారిగా మేధో వికలాంగత మరియు ఆటిజం ఉన్న చిన్నారుల కోసం ప్రత్యేక స్విమ్మింగ్ పోటీలను నిర్వహించారు. ఇందులో సుమారు 50 మంది ప్రత్యేక కేటగిరీ ఈతగాళ్లు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను, ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించారు.
స్విమ్మింగ్ క్రీడాభివృద్ధి, ఫిట్‌నెస్ ప్రోత్సాహం మరియు ప్రతి చిన్నారికి సమాన క్రీడా అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో వినోద్ పాస్వాన్ స్థాపించిన ఫిట్‌ఫార్ములా సంస్థ ఆధ్వర్యంలో, సహ వ్యవస్థాపకురాలు శ్రీమతి మేఘా తార్సే నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ కె. శివసేన రెడ్డి కి వారి అమూల్యమైన సహకారం, ప్రోత్సాహానికి ఫిట్‌ఫార్ములా సంస్థ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. అలాగే ముఖ్య అతిథిగా విచ్చేసి యువ క్రీడాకారులను ప్రోత్సహించిన వాకిటి శ్రీహరి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.
అదేవిధంగా గచ్చిబౌలి స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు, స్విమ్మింగ్ కోచ్ శ్రీ ఆయుష్ యాదవ్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ సిబ్బంది, సాంకేతిక అధికారులు, రిఫరీలు, వాలంటీర్లు, కోచ్‌లు, లైఫ్‌గార్డులు మరియు ఫిట్‌ఫార్ములా సిబ్బంది అందరికీ వారి కృషి, అంకితభావానికి ప్రత్యేక అభినందనలు తెలియజేసింది.
ఉత్తమ ప్రతిభా పురస్కార విజేతలు
అండర్-8 బాలురు: హయంత్ -- 4 బంగారు పతకాలు
అండర్-8 బాలికలు: పౌష్ణ -- 2 బంగారు పతకాలు
అండర్-10 బాలికలు: ఆర్ణ -- 4 బంగారు పతకాలు
అండర్-12 బాలికలు: మానస్విని -- 2 బంగారు పతకాలు
అండర్-12 బాలురు: రుధ్వి -- 2 బంగారు పతకాలు
అండర్-14 బాలురు: ప్రదిత్ -- 4 బంగారు పతకాలు
అండర్-14 బాలికలు: పాలిని -- 4 బంగారు పతకాలు
అండర్-16 బాలికలు: అద్విక -- 2 బంగారు పతకాలు
అండర్-18 బాలికలు: సాత్విక -- 4 బంగారు పతకాలు
18 ఏళ్లు పైబడిన బాలురు: జైజీత్ -- 2 బంగారు పతకాలు
స్పాన్సర్లు ఈ కార్యక్రమ విజయవంతానికి తోడ్పడిన స్పాన్సర్లకు ఫిట్‌ఫార్ములా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. హేమాంగి హాస్పిటల్ -- టైటిల్ స్పాన్సర్
న్యూ హోప్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ -- అసోసియేట్ స్పాన్సర్
వారి ఉదార సహకారం వల్ల ఈ ఛాంపియన్‌షిప్ పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చిరస్మరణీయ అనుభవంగా నిలిచింది. పోటీల ముగింపు సందర్భంగా ఘనంగా పతకాల ప్రదానోత్సవం నిర్వహించి విజేతలను సత్కరించారు. ఈ కార్యక్రమ విజయానికి సహకరించిన క్రీడాకారులు, విజేతలు, తల్లిదండ్రులు, కోచ్‌లు, అధికారులు, వాలంటీర్లు మరియు మద్దతుదారులందరికీ ఫిట్‌ఫార్ములా అభినందనలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలోఫిట్‌ఫార్ములా వ్యవస్థాపకులు,వినోద్ పాస్వాన్ సహ వ్యవస్థాపకురాలు శ్రీమతి మేఘా తార్సే, డైరెక్టర్: శ్రీ సంజయ్ సోనార్ ఫిట్‌ఫార్ములా సభ్యులు పాల్గొన్నారు

## వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆర్ అండ్ బి అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- వాగులు వంకలు పొర్లి ప్రమాదాలకు ఆస్కారం ఉన్న రోడ్లను,బ్రిడ్జిలను గుర్తించి ప్రమాద హెచ్చరికలు పెట్టాలి
- ప్రతి రోజు అధికారులు ఫీల్డ్ విజిట్ చేయాల్సిందే..
- ఆర్ అండ్ బి అధికారుల సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- పురోగతిలో ఉన్న పలు రోడ్లు, ఆర్వోబి,ఆర్యుబి లపై ఆరా తీసిన మంత్రి
- రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణలో రాష్ట్ర వాటా కింద 626.87 కోట్లు ఇప్పటికే ఎన్ హెచ్ ఏ ఐ ఖాతాలో జమచేసినట్లు వెల్లడి
- నందిపాడ్ వెహికల్ అండర్ పాస్ నిర్మాణంపై అధికారులను ఆదేశించిన మంత్రి



**సి కె న్యూస్ ప్రతినిది హైదరాబాద్**
వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆర్ అండ్ బి అధికారులు క్షేత్ర స్థాయిలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.
వాగులు వంకలు పొర్లి ప్రమాదాలకు ఆస్కారం ఉన్న రోడ్లను,బ్రిడ్జిలను గుర్తించి ప్రమాద హెచ్చరికలు పెట్టాలనీ,అందుకు అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు,లో కాజ్ వేలు వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది వానకాలం సీజన్ లో క్షేత్ర స్థాయిలో మానిటరింగ్ చేస్తూ అప్రమత్తంగా ఉన్నట్లే..ఎర్రమంజిల్ ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ రూమ్ సెంటర్ ఏర్పాటు చేసుకుని,జిల్లాల వారీగా రోజు వారి పరిస్థితులు పర్యవేక్షించాలని చెప్పారు. ఆర్ అండ్ బి డివిజన్ ల వారిగా క్షేత్ర స్థాయి రిపోర్ట్ రోజు తనకు తెలపాలని మంత్రి అధికారులకు స్పష్టం చేశారు.
రాష్ట్ర స్థాయి అధికారులతో పాటు సి.ఈ,ఎస్.ఈ,ఈ.ఈ, డి.ఈ,ఏ.ఈ లు ఖచ్చితంగా ప్రతి రోజు ఫీల్డ్ విజిట్ చేయాల్సిందేనని తేల్చి చెప్పారు.
పురోగతిలో ఉన్న పలు రోడ్లు, ఆర్వోబి,ఆర్యుబి లపై ఆరా తీసిన మంత్రి,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఫినిషింగ్ స్టేజ్ లో ఉన్నవాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి:
రాష్ట్రంలో రోడ్ నెట్వర్క్ అభివృద్ధి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి ఈ సందర్భంగా అధికారులతో పేర్కొన్నారు. హ్యామ్ పనులకు అతి త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన ఉంటుందని మంత్రి అన్నారు. 2047 రైసింగ్ తెలంగాణ నినాదంతో 3ట్రిలియన్ ఎకానమీ లక్ష్యంగా వెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా గ్లోబల్ సమ్మిట్ వేదికగా రాష్ట్ర రోడ్ సెక్టార్ పాలసీ తీసుకువచ్చామని గుర్తు చేశారు. గ్రామీణ స్థాయి నుండి రహదారులు అభివృద్ధి చేయడం వల్ల పరిశ్రమలు వచ్చి, పల్లెల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.
రీజినల్ రింగ్ రోడ్డు పనుల పురోగతిపై ఆరా తీసిన మంత్రి
రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు రాష్ట్రానికి గేమ్ చేంజర్ గా మారనుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీనీ కలిసి ప్రాజెక్ట్ వేగంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఇటీవల ఆర్ ఆర్ ఆర్ సదరన్ పార్ట్ పై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రాసిన లేఖపై సమీక్షలో ప్రస్తావనకు వచ్చింది. కేంద్రం నుండి వెంటనే సదరన్ పార్ట్ పై అప్రూవల్ వచ్చేలా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నామని,ఇక్కడి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్,రాష్ట్ర బీజేపీ ఎంపీలు ఈ విషయంలో చొరవ తీసుకోవాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలన్నారు.
రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం భూసేకరణలో రాష్ట్ర వాటా కింద 626.87 కోట్లు ఇప్పటికే నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఖాతాలో జమచేసినట్లు వెల్లడించారు.
హై స్పీడ్ రైల్ కారిడాల్ (హైదరాబాద్ - పూణే - ముంబై,భారత్ ఫ్యూచర్ సిటీ - చెన్నై,ఫ్యూచర్ సిటీ - బెంగళూరు)
పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో ప్రత్యేకంగా చర్చిస్తానని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు.
ఎయిర్పోర్ట్ ల పనుల పురోగతిపై ఆరా..
వరంగల్ ఎయిర్పోర్ట్,ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయని రూరల్ ఎకానమీ గ్రోత్ కి ఎంతో ఉపయుక్తం కానున్నాయని మంత్రి అభిప్రాయ పడ్డారు. వరంగల్ ఎయిర్పోర్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయని వచ్చే ఏడాది నాటికి కార్గో సేవలు అందుబాటులోకి వచ్చేలా పనులు చేస్తున్నట్లు తెలిపారు.
నందిపాడ్ వెహికల్ అండర్ పాస్ నిర్మాణం పై...
న్యామ్ రోడ్డులో మిర్యాలగూడ నియోజకవర్గంలోని నందిపాడ్ వద్ద తరచూ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని,వెంటనే అక్కడ వెహికిల్ అండర్ పాస్ నిర్మించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పరిపాలన అనుమతులు మంజూరు చేసి, పనులు అతి త్వరగా ప్రారంభం అయ్యేలా చూడాలని చెప్పారు.
ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, సెక్రెటరీ ప్రావిణ్య,సి.ఈ లు బి.వి రావు,ధర్మారెడ్డి, వనజ పలువురు ఆర్ అండ్ బి ఇంజనీర్లు ఉన్నారు.

## జర్నలిస్టుల పిల్లల ఫీజులపై 'పొంగులేటి' అభయహస్తం!

- టీడబ్ల్యూజేఎఫ్ వినతికి స్పందన..
- ఫీజుల్లో 50శాతం రాయితీకి మంత్రి సానుకూలత
- కలెక్టర్, డీఈవోల దృష్టికి తీసుకువెళ్లాలని వ్యక్తిగత సిబ్బందిని ఆదేశాలు



**సి కె న్యూస్ ఖమ్మం:**అహోరాత్రులు సమాజ శ్రేయస్సు కోసం శ్రమిస్తూ, వార్తలే లోకంగా పరుగెడుతున్న జర్నలిస్టుల జీవితాల్లో వెలుగులు నింపేలా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక గొప్ప మానవీయ నిర్ణయం తీసుకున్నారు. చాలీచాలని వేతనాలతో, నిత్యం ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న జర్నలిస్టుల పిల్లల చదువులకు అండగా నిలుస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల బిడ్డలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ - హెచ్- 2843) ఖమ్మం జిల్లా కమిటీ మంగళవారం స్థానిక ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో మంత్రిని కలిసి జర్నలిస్టుల ఆవేదనను, వారి కుటుంబాల ఆర్థిక స్థితిగతులను వివరిస్తూ వినతిపత్రం సమర్పించింది. జర్నలిస్టుల సమస్యలపై తక్షణమే స్పందించిన మంత్రి.. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, డీఈవోల దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా తన వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు.
కార్పొరేట్ భారం నుంచి జర్నలిస్టుల కుటుంబాలకు విముక్తి !టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తిపై స్పందన..
సమాజంలో ప్రతి ఒక్కరి సమస్యను పాలకుల దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టులు.. తాము మాత్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు మంత్రికి వివరించారు. నేటి రోజుల్లో ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో ఫీజులు ఆకాశాన్ని అంటుతున్నాయని, సామాన్య, మధ్యతరగతి జర్నలిస్టులు తమ పిల్లలను చదివించుకోవడం పెనుభారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాల్సి ఉన్నా ఎక్కడా అమలు కావడం లేదని, కనీసం జర్నలిస్టుల పిల్లలకైనా 50శాతం ఫీజు రాయితీ దక్కేలా చూడాలని కోరారు.
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాటల్లో...
"జర్నలిస్టుల కష్టాలు నాకు తెలుసు.. సమాచార శాఖ మంత్రిగా వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నాను. ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలలు, కళాశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చేలా.. జిల్లా కలెక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారులకు ప్రభుత్వం తరఫున తక్షణమే తగు ఆదేశాలు జారీ చేయిస్తాను. మంత్రి తీసుకున్న ఈ మానవీయ నిర్ణయం ఖమ్మం జిల్లాలోని వందలాది జర్నలిస్టుల కుటుంబాల్లో కొత్త ఆశలు రేకెత్తించింది. అక్షర యోధులను ఆదుకునేందుకు ప్రభుత్వం తరఫున ప్రత్యేక చొరవ చూపిన మంత్రి పొంగులేటికి జర్నలిస్టులోకం కృతజ్ఞతలు తెలుపుతోంది. మంత్రికి వినతిపత్రం సమర్పించిన వారిలో టీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, నాయకులు మారెడ్డి నాగేందర్ రెడ్డి, మధుశ్రీ, జానీపాషా, కొత్తా యాకేష్, గణేష్, పెంద్ర అంజయ్య, కొమిరె నాగేశ్వరరావు, అర్షద్, ఫయాజ్, యాకూబ్ పాష, శరత్, యూసుఫ్, యాస లక్ష్మారెడ్డి, డి. రవికుమార్, కొరకొప్పుల రాంబాబు, కరణబాబు, రాజేష్ తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి బాసటగ నిలిచిన మంత్రి తుమ్మల



**సి కె న్యూస్ ప్రతినిది:**ఖమ్మం నగరం స్థానిక 31వ డివిజన్ కి చెందిన గుంజా రామకృష్ణ అనే వ్యక్తి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతు,గుండె ఆపరేషన్ చేయించుకోలేక ఆర్థిక పరిస్థితి బాగోలేక సతమతమవుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ వెంటనే స్పందించడం జరిగింది,
స్థానిక శాసన సభ్యులు,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు సిఫార్సు తో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రత్యేక చొరవతో వైద్యానికి అయ్యే ఖర్చు రూ 4,00000 (నాలుగు లక్షల రూపాయల) విలువ గల చెక్కును ఈరోజు హైదరాబాద్ లో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో అందించడం జరిగింది భాధితుడు మాట్లాడుతూ మా కుటుంబానికి ఆసరాగా నిలిచి,నా వైద్యానికి అండగా నిలిచిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి,యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు
తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని,ప్రజలు ఆరోగ్యంగా,ఆనందంగా ఉండాలని ,ఏ కష్టమొచ్చిన తాము అండగా ఉంటామని ప్రజల సంక్షేమానికి పెద్దపీట అని తెలిపారు
ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం ఏ.యం.సి డైరెక్టర్ షేక్ లతీఫ్ ,కరాటే సైదులు, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన తెలంగాణ కిక్‌బాక్సింగ్ క్రీడాకారులు:

- 19 పతకాలతో అపూర్వ విజయం
- విజేతలకు సోనిబాల దేవి అభినందనలు



**సి కె న్యూస్ క్రీడా ప్రతినిది**
హైదరాబాద్ ఒడిశాలోని కేటీ గ్లోబల్ స్కూల్ వేదికగా మే 30 నుండి జూన్ 3, 2026 వరకు జరిగిన "వాకో ఇండియా జూనియర్ నేషనల్ కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ - 2026 (బాలురు ఒ బాలికలు)" పోటీలలో తెలంగాణ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. తెలంగాణ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ తరఫున మొత్తం 34 మంది అథ్లెట్లు 58 వివిధ ఈవెంట్లలో పాల్గొని ఏకంగా 19 పతకాలను (6 స్వర్ణాలు, 3 రజతాలు, 10 కాంస్యాలు) సాధించారు. దీని ద్వారా జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం 8వ స్థానంలో నిలిచింది. జూనియర్ నేషనల్స్ చరిత్రలో మన రాష్ట్రానికి ఇంత పెద్ద ఎత్తున పతకాలు రావడం ఇదే తొలిసారి కావడం విశేషం.
ఈ చారిత్రాత్మక విజయం సాధించిన క్రీడాకారులను ఈరోజు ఎల్.బి. స్టేడియంలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సోనిబాల దేవి ప్రత్యేకంగా కలసి అభినందించారు. క్రీడాకారుల పతకాలను, సర్టిఫికెట్లను పరిశీలించిన ఆమె, వారి అంకితభావాన్ని కొనియాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.
ఈ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన మన రాష్ట్ర క్రీడాకారుల వివరాలు:
స్వర్ణ పతక విజేతలు: జశ్వన్ సదాబత్తుల (2 స్వర్ణాలు), ప్రభు దాస్ వానరాసి, వరుణ్ మల్లెల, జయవర్ధన్ పూసల, గురువీర్ సింగ్ బోనిల.
రజత పతక విజేతలు: శ్రేష్ఠ రెడ్డి పాశం, పూజిత డప్పు. (మహిత్ చౌదరి బలుసు ఒక రజతం మరియు ఒక కాంస్యం సాధించారు).
కాంస్య పతక విజేతలు: లోకేష్ చోడిబోయిన, పర్శి కార్తీక్, మాటెగం అక్షయ, ప్రియ హరి, గణేష్ పూసల, రాజశేఖర్ ఎర్రాల, రిజ్వాన్ ఫరూఖీ మహమ్మద్, వికాస్ కృష్ణన్ ఎం, జైపాల్ నడిమిదొడ్డి
ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ అనిత, తెలంగాణ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు సి. రామాంజనేయులు, జనరల్ సెక్రటరీ ఎం. మహిపాల్ తదితరులతో పాటు.. క్రీడాకారులను ఈ స్థాయికి చేర్చడంలో కీలక పాత్ర పోషించిన కోచ్‌లు ఎస్.కె. ముజాహిద్, డి. లక్ష్మణ్, జి. మల్లేష్, ఎం. ప్రవీణ్, జి. మణికంఠ మరియు పి. కుమార్ పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ఓటరు హక్కుపై నీడ!

భారత ప్రజాస్వామ్యానికి వెన్నెముక ఎన్నికల వ్యవస్థ. ఆ వ్యవస్థకు ప్రాణాధారం ఓటర్ల జాబితా. ప్రతి పౌరుడికీ తన ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన పవిత్రమైన అధికారం. కానీ 2025లో బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర పునర్విచారణ సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) –ఆ పవిత్రతను ప్రశ్నార్థకం చేసింది. లక్షలాది ఓటర్లను జాబితా నుంచి తొలగించిన ప్రక్రియను సుప్రీంకోర్టు మే 27, 2026న సమర్థించింది. 124 పేజీల తీర్పు ద్వారా పిటిషనర్లు లేవనెత్తిన ఏ ఒక్క అభ్యంతరాన్నీ పరిగణనలోకి తీసుకోకుండా, ఎన్నికల సంఘం వాదనలన్నింటినీ ఆమోదించడం.. ఇది కేవలం బీహార్‌కు మాత్రమే పరిమితమైన విషయం కాదు. ఇది యావత్ భారతదేశంలో పౌరుల ఓటు హక్కును, ప్రజాస్వామ్య మనుగడను ప్రభావితం చేసే దూరగామి పరిణామం. న్యాయవ్యవస్థ, రాజ్యాంగ సంస్థలు, మరియు శాసనావకాశాల మధ్య నెలకొన్న సమతౌల్యతపై తీవ్రమైన సందేహాలను ఈ తీర్పు రేకెత్తిస్తోంది. ఒక రాజ్యాంగ సంస్థ తన అధికార హద్దులు దాటినప్పుడు, న్యాయవ్యవస్థ దానిని సమర్థిస్తే ప్రజాస్వామ్య మూలస్తంభాలు కదిలిపోతున్నాయని అర్థమవుతుంది.

రాజ్యాంగంలోని 325వ అధికరణం స్పష్టంగా చెప్పింది –ప్రతి నియోజకవర్గానికి ఒకే సాధారణ ఓటర్ల జాబితా ఉండాలని, మతం, జాతి, కులం, లింగ భేదాలతో నిమిత్తం లేకుండా ఏ పౌరుడికీ ఆ జాబితాలో చేర్చుకోవడానికి అర్హత కోల్పోరాదని. 326వ అధికరణం వయోజన ఓటు హక్కును ప్రాథమిక హక్కుగా నిర్ధారించింది. 1950నాటి ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 21 ఓటర్ల జాబితా తయారీ మరియు పునర్విచారణకు విధివిధానాలు నిర్దేశించింది. ఆ చట్టం సెక్షన్ 21(2) ప్రకారం సాధారణ ఎన్నికలకు ముందు సారాంశ పునర్విచారణ లేదా సమగ్ర పునర్విచారణ సాధ్యమవుతుంది. అయితే 1960నాటి నిబంధనల ప్రకారం ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో, అంటే తక్కువ వ్యవధి మాత్రమే ఉన్నప్పుడు, సారాంశ పునర్విచారణ మాత్రమే నిర్వహించాలని నిర్దేశించబడింది. ఇక సెక్షన్ 21(3) ప్రత్యేక పరిస్థితులలో ఒక నియోజకవర్గంలో లేదా దాని భాగంలో మాత్రమే ప్రత్యేక పునర్విచారణకు అవకాశం కల్పిస్తుంది. కానీ ఎన్నికల సంఘం బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు కేవలం కొన్ని నెలలముందు, మొత్తం రాష్ట్రం అంతటా సర్.. అంటే ప్రత్యేక మరియు సమగ్ర రెండూ కలిపిన పునర్విచారణను చేపట్టింది. ఇది చట్టబద్ధతకు విరుద్ధం. "ఏదైనా నియోజకవర్గం" అంటే "అన్ని నియోజకవర్గాలు" అని కోర్టు వ్యాఖ్యానించింది. కానీ "ఒక నియోజకవర్గం లేదా దాని భాగం" అన్న వాక్యంలో చివరి పదాలు స్పష్టంగా ఒకే నియోజకవర్గాన్ని ఉద్దేశిస్తున్నాయి. ఆ సందర్భాన్ని విస్మరించి, మొత్తం రాష్ట్రానికి వర్తింపజేయడం చట్ట వ్యాఖ్యానంలో అసహజమైన ఒరవడిని సృష్టిస్తుంది. బీహార్‌తో పాటు తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌వంటి రాష్ట్రాల్లో కూడా అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నికల సంఘం ఇదే మార్గాన్ని అనుసరించింది. చట్టం అనుమతించే సారాంశ పునర్విచారణకు బదులు, సర్ విధానాన్ని అమలు చేసి లక్షలాది ఓటర్ల పేర్లు తొలగించింది. ఈ మొత్తం ప్రక్రియ పరిమితమైన సమయం, అసంపూర్తి పరిష్కార విధానాలు, నష్టపోయిన ఓటర్లకు సమర్థమైన న్యాయం లభించకపోవడం.. ప్రజాస్వామ్య ప్రక్రియలో అన్యాయమైన జోక్యంగా పరిగణించాల్సి ఉంటుంది. ఒక్కసారి ఓటర్ల జాబితా నుంచి పేరు తొలగిపోతే, దాన్ని తిరిగి చేర్చించుకోవడానికి సామాన్య పౌరులు పడే కష్టాలు అపారమైనవి. ఆ వేదన అనుభవించిన వారికే అర్థమవుతుంది.

ఈ తీర్పు నుండి ఉత్పన్నమయ్యే అత్యంత ప్రమాదకరమైన అంశం.. పౌరసత్వ నిర్ణయాధికారం ఎన్నికల సంఘానికి దఖలుపడటం. పౌరసత్వ నిర్ధారణ, అందుకు అవసరమైన పత్రాల నిర్ణయం.. ఇవి రాజ్యాంగపరంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని విషయాలు. ఎన్నికల సంఘం పాత్ర ఆ పత్రాలను ధృవీకరించడం మాత్రమే. కానీ సర్ సందర్భంగా ఎన్నికల సంఘం స్వయంగా పత్రాల జాబితాను నిర్ణయించి ఓటర్లను సమర్పించమని కోరింది. ఇది హోంమంత్రిత్వ శాఖ అధికార పరిధిలోకి ఎన్నికల సంఘం అడుగుపెట్టడమే. ఇంత కీలకమైన వ్యవహారంలో సుప్రీంకోర్టు హోం మంత్రిత్వ శాఖను జోక్యం చేసుకోమని కూడా కోరలేదు. దానికి సంబంధించిన అఫిడవిట్ అడగలేదు. తీర్పులో కోర్టు పౌరసత్వ నిర్ణయంపై ఎన్నికల సంఘం అధికారాన్ని ధృవీకరించింది. అదే సమయంలో పౌరసత్వ విషయంలో వివాదాస్పద కేసులను హోం మంత్రిత్వ శాఖకు అప్పగించింది. అంటే లక్షలాది భారత పౌరులు తమ జీవితకాలంలో ఎన్నడూ ఓటు వేయలేకపోవచ్చు. ఇప్పుడు పౌరసత్వ సమస్యతో పోరాడాల్సి వస్తుంది. ఓటు హక్కు కోల్పోవడం మాత్రమే కాదు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ సేవలు, గుర్తింపు పత్రాలువంటి అన్నింటికీ అంతరాయం కలుగుతుంది. నిరుపేద కుటుంబాల నుంచి వచ్చినవారికి, వలస కార్మికులకు, మారుమూల గ్రామాలలో నివసించే వారికి అవసరమైన పత్రాలు సేకరించడం అసాధ్యంగా మారుతుంది. పత్రాలు లేవన్న ఒకే ఒక్క కారణంతో దశాబ్దాలుగా ఓటు వేస్తూ వచ్చిన భారతీయుడు అకస్మాత్తుగా "పౌరుడు కాదు" అన్న స్థితిలో నిలబడటం.. ఇది ప్రజాస్వామ్యానికి తీరని అవమానం! అంతేకాక, సుప్రీంకోర్టు తీర్పు గతంలో ఎన్నికల సంఘం నిర్వహించిన ఓటర్ల జాబితా తయారీలో "సంచిత లోపాలు" మరియు "నిర్మాణాత్మక లోటుపాట్లు" ఉన్నాయని వ్యాఖ్యానించింది. స్వాతంత్ర్యానంతరం దేశంలో నిరంతరంగా ప్రశంసలందుకుంటూ వచ్చిన ఒక రాజ్యాంగ సంస్థ పనితీరును ఇంత తీవ్రంగా విమర్శించడం.. సర్‌ని సమర్థించడానికి అవసరమైంది అని అనిపించినా, ఆ సంస్థ శ్రేయస్సు, విశ్వసనీయతకు హాని చేసే అవకాశముంది. ప్రజాస్వామ్యం బలంగా నిలబడాలంటే ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా, చట్టబద్ధంగా, పారదర్శకంగా పనిచేయాలి. ఆ సంస్థపై ప్రజలకు నమ్మకం కలగాలంటే.. దాని చర్యలు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉండాలి, రాజకీయ అవసరాలకు అనుగుణంగా కాదు! సర్ తీర్పు ఆ విశ్వాసాన్ని పటిష్ఠం చేసిందా? బలహీనపర్చిందా? అన్నది చరిత్ర నిర్ణయిస్తుంది. ఓటరు జాబితా అనేది కేవలం పేర్ల సమాహారం కాదు.. అది ప్రజాస్వామ్యపు స్పందన. ఆ జాబితాలో పేరు చెరిపివేయడం ఒక పౌరుడిని ప్రజాస్వామ్య ప్రక్రియ నుండే తొలగించడం. అందుకే ఈ తీర్పు కేవలం న్యాయపరమైన చర్చ మాత్రమే కాదు.. ఇది ప్రతి భారత పౌరుడికీ సంబంధించిన ప్రజాస్వామ్య సంక్షోభం!



# ఎదుగుదల.. ఒక్కరోజులో రాదు!

జీవితమనే పరుగు పందెంలో అందరికీ ఒకే స్టార్టింగ్ పిస్టల్ మోగినా, అందరూ ఒకే సమయంలో గమ్యం చేరుకోరు. కొందరు ముందుగా పరిగెడతారు, కొందరు నెమ్మదిగా నడుస్తారు, కొందరు మధ్యలో ఆగి మళ్లీ లేస్తారు. అయినా మనం చేసే పొరపాటు ఒక్కటే –పక్కన పరిగెడుతున్న వారితో మనల్ని మనం పోల్చుకుని, మన సొంత అడుగులను అనుమానించడం!

వెదురు మొక్క నాటిన తర్వాత మొదటి నాలుగు సంవత్సరాలు నేలపైన కనీసం అంగుళమైనా పెరగదు. కానీ ఐదో ఏట ఏకంగా 27 మీటర్లు ఎదుగుతుంది! ఎందుకంటే అది భూమిలోపల వేళ్ళు పరుచుకుంటూ పునాది వేసుకుంటుంది. మనిషి ఎదుగుదల కూడా ఇంతే. కెఎఫ్‌సీ వ్యవస్థాపకుడు కల్నల్ శాండర్స్ 62 ఏళ్ళకు వ్యాపారం ప్రారంభించారు. చర్చిల్ 62కే ప్రధానమంత్రి అయ్యారు. ఆలస్యంగా విరిసిన పువ్వు సువాసన తక్కువేమీ కాదు! ప్రతి ఒక్కరి జీవిత గమనం వేర్వేరు సమయాల్లో జరుగుతుంది. ఎవరి వేగం వారిదేనని నమ్మాలి. పుట్టినప్పటినుంచి మనం ఒక అదృశ్య పరీక్షలో ఉంటాం. తల్లిదండ్రులకు మెప్పు, సమాజానికి మెప్పు, సోషల్ మీడియాకు మెప్పు. ఈ మెప్పు వ్యాపారంలో మన అసలు ముఖాన్నే మర్చిపోతాం. కృత్రిమమైన ప్రదర్శన ఒక బండ రాయి లాంటిది. మోయడానికి భారంగా ఉంటుంది, దించడానికి భయంగా ఉంటుంది. సహజమైన సరళత అందులో ఎంతో శక్తివంతమైనది. మీరు మీలా ఉండటమే మీ అసలైన పరిచయం.

ప్రపంచంలో అత్యంత కష్టమైన పని మనలా మనం ఉండటం! మన పరిమితులను, మన నిశ్శబ్దాన్ని, మన సందేహాలను ఎలాంటి అపరాధ భావన లేకుండా అంగీకరించడం మహా సాహసం. "నేను ఇంట్రోవర్ట్‌ని" అని సిగ్గుపడాల్సిన అవసరం లేదు. "నాకు ఇంకా చాలా నేర్చుకోవాలి" అని బాధపడాల్సిన అవసరం లేదు. లోపాలతో సహా మిమ్మల్ని మీరు ప్రేమించడమే నిజమైన స్వీయ గుర్తింపు. దీనికి ఎంతో నిబద్ధత, ధైర్యం అవసరం. ఇది చెప్పడానికి సులభం, జీవించడానికి మాత్రం మహా సాహసం కావాలి.

సోషల్ మీడియాలో అందరూ హైలైట్ రీల్ చూపిస్తారు. విజయాలు, పండుగలు, ప్రయాణాలు. వెనుక ఉన్న కన్నీళ్ళు కనిపించవు. మనం మాత్రం మన బ్లూపర్స్ రీల్‌ను వారి హైలైట్ రీల్‌తో పోల్చుకుని నిరాశపడతాం. ఇది ఎంత అన్యాయమైన పోలిక! ఒకరి జీవిత నేపథ్యం, అవకాశాలు, సవాళ్ళు అన్నీ భిన్నంగా ఉంటాయి. పక్కవారి టైమ్‌లైన్‌తో మన జీవితాన్ని కొలవడం సహేతుకం కాదు! నిన్నటి మీకంటే ఈరోజు మీరు కొంచెమైనా మెరుగైతే చాలు. అదే నిజమైన పురోగతి!

సృజనాత్మకతకు స్వేచ్ఛ కావాలి

1929లో వర్జీనియా వుల్ఫ్ "ఎ రూమ్ ఆఫ్ వన్స్ ఓన్"లో రాశారు –ఒక మహిళకు రాయాలంటే తనకంటూ ఒక గది కావాలి, సొంత ఆదాయం కావాలి అని. ఇది కేవలం స్త్రీవాద వాదన మాత్రమే కాదు.. ప్రతి సృజనాత్మక వ్యక్తికీ వర్తించే శాశ్వత సత్యం. మీ కళ వికసించాలంటే, మీ ఆలోచనలు పూయాలంటే ఇతరుల అభిప్రాయాల భయం నుండి, సమాజపు అంచనాల ఒత్తిడి నుండి విముక్తి కావాలి. ఆత్మవిశ్వాసం అంటే "నేను అందరికంటే గొప్పవాడిని" అని కాదు.. "నా సృజనకు ప్రపంచం ముందు నిలబడే హక్కుంది" అని నమ్మడం. జీవితమనే ప్రయాణంలో మీరు ఏ స్టేషన్‌లో ఉన్నారనేది కాదు ముఖ్యం. మీరు మీ సొంత రైలులో ప్రయాణిస్తున్నారా అనేది ముఖ్యం! పోలికలు వదలండి, మెప్పు వ్యాపారం మానండి, మీ వేగంలో నడవండి. ఎదుగుదల ఒక్కరోజులో రాదు, కానీ ప్రతిరోజూ మీలో ఒక విత్తనం మొలకెత్తుతుంది –ఆ మొలకను నమ్మండి. అదే మీ జీవన వేదం!

# నికోబార్ నిజాలు చెప్పండి!?


భారత సముద్ర వ్యూహానికి కొత్త అధ్యాయం రాయాలని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వం.. పెద్ద నికోబార్ ద్వీపాన్ని అంతర్జాతీయ వాణిజ్య కూడలిగా మార్చాలని సంకల్పించింది. 2.91 లక్షల కోట్ల రూపాయల భారీ ప్రాజెక్టు, మూడు దశల్లో 2047 వరకు సాగే నిర్మాణం, పది లక్షల చెట్ల నరికివేత, శోంపెన్ ఆదివాసీల జీవన్మరణ సమస్య –ఇవన్నీ ఒకే నిర్ణయం చుట్టూ చుట్టుకుపోయాయి. అభివృద్ధి అవసరమే. కానీ ఏ అభివృద్ధి, ఎవరి కోసం, ఎంత మూల్యానికి అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ముందుకు సాగడం –నికోబార్ అడవులకే కాదు, భారత ప్రజాస్వామ్యానికీ అపచారం!



భారతదేశ భద్రతా వ్యూహం పేరిట చేపట్టిన పెద్ద నికోబార్ ద్వీపం అభివృద్ధి ప్రాజెక్టు ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్రమైన చర్చకు దారితీస్తోంది. 2.91 లక్షల కోట్ల రూపాయలకు చేరిన ఈ ప్రాజెక్టు –గలాతియా బే వద్ద అంతర్జాతీయ కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్టు, అంతర్జాతీయ విమానాశ్రయం, విద్యుత్ కేంద్రం, పట్టణ నిర్మాణం.. జాతీయ భద్రతకు అవసరమని చెప్పి ముందుకు నెట్టబడుతోంది. కానీ ఆగస్టు 2024లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు (ప్రజా పెట్టుబడి మండలి) పోర్టుకు "వ్యూహాత్మక లక్ష్యాలు లేవు" అని నిర్మొహమాటంగా తేల్చిచెప్పింది. అప్పుడు మాత్రమే రక్షణ మంత్రిత్వ శాఖ "వ్యూహాత్మక ప్రాజెక్టు" అన్న ముద్ర వేసింది. అంటే జాతీయ భద్రత అన్న సమర్థన ప్రాజెక్టు పుట్టినప్పటిది కాదు. ఆర్థిక విమర్శలు ముందుకొచ్చాక అతుకుపెట్టిన సాకు మాత్రమే! పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య అప్రైజల్ కమిటీ ప్రాజెక్టుకు అనుమతి ఇస్తూనే, పన్నెండు వేల రెండు వందల ముప్పై కోట్ల రూపాయల సాధ్యత లోటు నిధిని తిరస్కరించింది. పోర్టుల మంత్రిత్వ శాఖ తన సొంత బడ్జెట్ నుండే నిధులు సమకూర్చుకోవాలని చెప్పింది. జాతీయ భద్రతకు అనివార్యమని చెప్పబడిన ఒక ప్రాజెక్టుకు ఇటువంటి మందలింపు అసాధారణమైనది. వాణిజ్యపరంగా నిలబడలేని, సైనికపరంగా అవసరమని నిరూపించలేని ఈ ప్రాజెక్టు –అసలు ఎవరి కోసం, ఎందుకు నిర్మిస్తున్నారన్న ప్రశ్నకు ఇంకా సమాధానం లేదు. 2025నుంచి 2047 వరకు మూడు దశల్లో అమలు చేయాలని నిర్ణయించిన ఈ ప్రాజెక్టు మొత్తం 166 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించనుంది. దశాబ్దాలపాటు సాగే ఈ నిర్మాణంలో పర్యావరణ పరిరక్షణ నిజంగా పాటించబడుతుందా? అన్న సందేహం సహేతుకమైనదే. పారదర్శకత లేకుండా "జాతీయ భద్రత" అన్న మాటను డాలుగా వాడుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.

అండమాన్ నికోబార్ దీవుల సమూహపు దక్షిణపు కొన (పెద్ద నికోబార్ ద్వీపం) ప్రకృతి అద్భుతాల నిలయం. ఉష్ణమండల అరణ్యాలు, అరుదైన పగడపు దిబ్బలు, అపురూపమైన జీవవైవిధ్యం.. ఇవన్నీ ఈ ద్వీపాన్ని ప్రత్యేకంగా నిలిపే సంపదలు. ఈ ప్రాజెక్టు అమలు జరిగితే 130 చదరపు కిలోమీటర్లకు పైగా ప్రాచీన ఉష్ణమండల అటవీ భూమి మళ్లించబడుతుంది. దాదాపు పది లక్షల చెట్లు నరికివేతకు గురవుతాయి. లెదర్‌బ్యాక్ తాబేళ్ళు గుడ్లు పెట్టే సముద్రతీర ప్రాంతాలు ధ్వంసమవుతాయి. నికోబార్ మెగాపోడ్ –ఈ ద్వీపానికే ప్రత్యేకమైన అరుదైన పక్షి జాతి మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. విషాదకరమైన విషయమేమిటంటే, జనవరి 2021లో పర్యావరణ మంత్రిత్వ శాఖ గలాతియా బేను దేశంలోనే అతిపెద్ద లెదర్‌బ్యాక్ తాబేళ్ళ గూడుకట్టే ప్రాంతంగా గుర్తించింది. కానీ ఒకవారం తర్వాతే ప్రాజెక్టు కోసం ఆ అభయారణ్యాన్ని రద్దు చేసింది. ఈ ద్వీపాన్ని అధ్యయనం చేసిన శాస్త్రవేత్తలు ఇప్పటికీ హెచ్చరిస్తున్నారు.. ఒకసారి నష్టపోతే ఇది తిరిగి పునరుద్ధరించలేని విధ్వంసమని! వేరేచోట చెట్లు నాటడం వల్ల ఇక్కడ నరికివేసే అడవిని భర్తీ చేయలేమని స్పష్టంగా చెప్తున్నారు. పర్యావరణ నష్టంతోపాటు మరో తీవ్రమైన ఆందోళన –ఆ ద్వీపంలో తరతరాలుగా జీవిస్తున్న ఆదివాసీ సమాజాల హక్కుల హననం. శోంపెన్ గిరిజనులు గలాతియా నదీ పరీవాహక ప్రాంతంలో నివసించే సంచార తెగ. ప్రాజెక్టు అమలయ్యే ప్రాంతమే వారి జీవనాధారమైన అడవి. గిరిజన సంఘాలు తెలిపిన అభ్యంతరాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. పూర్తి సమాచారం అందించకుండా వారి అనుమతి తీసుకోవడం జరిగిందని, 2004 సునామీ తర్వాత వారికి ఇచ్చిన పునరావాస హామీలను ఈ ప్రాజెక్టు పేరిట పక్కన పెట్టడం జరుగుతోందని వాపోతున్నారు. మరింత ఆందోళనకరమైన అంశమేమిటంటే.. ముప్పై సంవత్సరాల కాలంలో దాదాపు నాలుగు లక్షలమంది కొత్త వలసదారులు ద్వీపానికి వస్తారని అంచనా. ఇది ప్రస్తుత జనాభాతో పోలిస్తే నాలుగు వేల శాతం పెరుగుదల. ఇటువంటి భారీ జనాభా ప్రవాహం ఈ ద్వీప పర్యావరణ సమతౌల్యాన్ని శాశ్వతంగా దెబ్బతీస్తుంది. వారి విమర్శ అభివృద్ధికి వ్యతిరేకత కాదు –ఆ ద్వీపం తట్టుకోలేని స్థాయిలో, రహస్యంగా, సరైన క్రమం పాటించకుండా అమలు జరుగుతున్న ఈ ప్రాజెక్టు విధానానికి వ్యతిరేకత.

ఈ ప్రాజెక్టులో స్పష్టత లేనిది ఒక్క అంశంలో కాదు. ఆర్థిక లెక్కల్లో, వ్యూహాత్మక సమర్థనలో, పర్యావరణ అనుమతుల్లో, ఆదివాసీ సమ్మతిలో –అన్ని స్థాయిలలో పారదర్శకత కొరవడింది. అధికార సంఘం నివేదిక ఇంకా బహిర్గతం చేయలేదు. ఇది జాతీయ ఖజానాపై వేలాది కోట్ల రూపాయల భారం మోపే ప్రాజెక్టు. అందుకయ్యే ఖర్చు పూర్తిగా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. వాణిజ్య లాభాలు ఆర్జించలేని, సైనిక అవసరాన్ని నిరూపించని ఈ ప్రాజెక్టు –జాతీయ ఆర్థిక వ్యవస్థపై శాశ్వత భారంగా మారే ప్రమాదముంది. ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు డెబ్బై రెండు వేల రెండు వందల ఇరవై కోట్ల రూపాయల విలువైన ముప్పై ఏళ్ళ పరిరక్షణ కార్యక్రమం ప్రతిపాదించింది నిజమే. కానీ అదే సమయంలో పదివేల సంవత్సరాల క్రితం పాతిన ఆదిమ అరణ్యాలను నాశనం చేస్తోంది. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవడం అభివృద్ధి పేరిట జరుగుతోంది. లెదర్‌బ్యాక్ తాబేళ్ళు అంతరించిపోతే, నికోబార్ మెగాపోడ్ భూమిపై లేకుండా పోతే –ఆ లోటు భర్తీ చేసే శక్తి ఏ ప్రభుత్వానికీ లేదు. అందుకే ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే పూర్తి సమాచారాన్ని బహిర్గతం చేయాలి. అధిక అధికార సంఘం నివేదికను పూర్తిగా ప్రచురించాలి. ప్రజాధనంపై నిజమైన భారాన్ని లెక్కకట్టి చెప్పాలి. అందుకు ప్రతిగా కలిగే పర్యావరణ నష్టాన్ని నిజాయితీగా అంచనా వేయాలి. జాతీయ భద్రత అన్న మాట నిజమైన వ్యూహాత్మక అవసరానికి వాడాల్సినది. జవాబుదారీతనాన్ని తప్పించుకోవడానికి కవచంగా వాడుకోకూడదు. ఈ స్థాయి ప్రాజెక్టు దేశానికి కనీసం ఇంత చేయాల్సిన బాధ్యత ఉంది. నిజాలు చెప్పడం, లెక్కలు చూపడం, ప్రజల అనుమతి తీసుకోవడం. అదే నిజమైన జాతీయ సేవ!! ■



చీపురుపుల్లను పుటుక్కున విరిపేయొచ్చు. అదే చీపురు కట్టను విరపాలంటే? ఒక్క వెంట్రుకను పుటుక్కున తెంపేయొచ్చు. అదే.. జడను తెంపాలంటే? అదీ సమూహంలోని శక్తి. ఒంటరిగా సాధించలేని వాటిని బృందంగా సాధించవచ్చు అని చెప్పడానికే ఇదంతా. బృందం తక్కువ సమయంలో ఎక్కువ పని చేయగలుగుతుందని మాత్రమే అనుకుంటే పొరపాటు. జట్టుగా ఉండటంవల్ల పని పరిమాణమే కాదు.. నాణ్యతా పెరుగుతుంది. మీ బృందం విషయంలో అలా జరగడం లేదంటే.. ఏదో లోపం ఉన్నట్టే లెక్క. దాన్ని గుర్తించి సరిదిద్దుకోండి.

-మహాదేవ

**వింతల్లో వింతలు**

## మొరాకన్ గోడ!



చైనా గ్రేట్ వాల్ పేరు విన్నారు కదా. కానీ ప్రపంచంలోనే అతి పెద్ద నిరంతర మైన్‌ఫీల్డ్ గురించి విన్నారా? పశ్చిమ సహారాలో మొరాకో నిర్మించిన ఈ "బర్మ్" గోడ ఏకంగా 2,700 కిలోమీటర్ల పొడవు! దానికింద దాచిన మైన్‌లు దాదాపు 70 లక్షలు. అడుగేస్తే పేలుడే! 1975లో స్పెయిన్ వెళ్ళిపోగానే మొరాకో ఈ భూమిని గుప్పెట్లో పెట్టుకుంది. స్వాతంత్ర్యం కోసం పోరాడిన సహ్రావి ప్రజలు దీన్ని "సిగ్గుల గోడ" అంటున్నారు. 1991 నుండి యూఎన్ సీజ్‌ఫైర్ నడుస్తున్నా, మైన్‌ల బాధితులు మాత్రం ఇంకా పడుతూనే ఉన్నారు!


CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక
బుధవారం | తెలంగాణ
10 జూన్ 2026
cknews@gmail.com

Follow: @cknews




# సింగ్ గీతం.. సెన్సార్ పూర్తి

టాలీవుడ్ వెటరన్ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు తెరకెక్కిస్తున్న లేటెస్ట్ చిత్రం 'సింగ్ గీతం' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. 94 ఏళ్ల వయసులో ఈ లెజెండరీ డైరెక్టర్ మరోసారి తనదైన క్రియేటివ్ పద్ధతిలో ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఎలాంటి డైలాగులు లేకుండా, మొత్తం పాటల రూపంలో ఈ సినిమా సాగనుండటంతో ఈ చిత్రం ఎలా ఉండబోతుందా? అనే ఆసక్తి టాలీవుడ్ ప్రేక్షకుల్లో నెలకొంది. ఇక ఈ సినిమాకు సంబంధించి తాజాగా సెన్సార్ పనులు కూడా ముగిశాయి. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డ్ క్లీన్ 'యు' సర్టిఫికెట్ జారీ చేసింది. సినిమా రన్‌టైమ్‌ను 2 గంటల 17 నిమిషాలుగా లాక్ చేశారు మేకర్స్. మరోసారి తనదైన ప్రయోగాత్మక చిత్రంగా 'సింగ్ గీతం'ను మన ముందుకు తీసుకొస్తున్నారు ఈ సీనియర్ డైరెక్టర్. ఈ సినిమాలో అయాన్, అహిల్య బమ్రూ, శాలినీ కొండెపూడి, శివ నారాయణ, తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా నాగ్ అశ్విన్ ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని జూన్ 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.





# గోపీచంద్, థమన్‌ల స్యూర్ షాట్ హిట్ ట్రీట్!

తెలుగు ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న అవైటెడ్ చిత్రాల్లో నందమూరి బాలకృష్ణ హీరోగా దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో చేస్తున్న సాలిడ్ యాక్షన్ చిత్రం కూడా ఒకటి. బాలయ్య కెరీర్ 111వ సినిమాగా అనౌన్స్ చేసి ఇప్పుడు దీనిని ప్రమోట్ చేస్తున్న తీరుతోనే భారీ హైప్‌ని సెట్ చేసుకుంది. నేడు బాలయ్య పుట్టినరోజు కానుకగా మేకర్స్ సాలిడ్ ట్రీట్‌ని అందించనుండగా ఆల్రెడీ ఒక బ్లాక్ బస్టర్ ప్రామిస్ ఇస్తున్నారు. థమన్, అలాగే గోపీచంద్ మలినేని కాంబినేషన్ ఎప్పుడూ డిజప్పాయింట్ చేయదు అంటూ రానున్న వీడియో ట్రీట్‌పై మరింత హైప్ ఎక్కిస్తున్నారు. దీనితో ఈసారి థమన్ ఇచ్చే సౌండింగ్, గోపీచంద్ ప్రెజెంటేషన్ కోసం అభిమానులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని లేటెస్ట్ బ్లాక్ బస్టర్ పెద్ది నిర్మాణ సంస్థ వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# దేశ విభజన నేపథ్యంగా.. బట్వారా 1947


బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా చిత్రం నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఇప్పటివరకు 'లాహోర్ 1947' అనే వర్కింగ్ టైటిల్‌తో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా పేరును అధికారికంగా 'బట్వారా 1947'గా మారుస్తూ చిత్రబృందం సరికొత్త మోషన్ పోస్టర్‌ను విడుదల చేసింది. దేశ విభజననాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే ఈ భావోద్వేగభరితమైన చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలున్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్‌ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం.
ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎఆర్ రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.





# లంకవైపు డ్రాగన్ చూపు

కథానాయకుడు ఎన్టీఆర్.. దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో రూపొందుతోన్న బహుభాషా చిత్రం 'డ్రాగన్'. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రుక్మిణీ వసంత్ కథానాయిక. అనిల్ కపూర్, బిజూ మేనన్, ఖుష్బూ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా తదుపరి షెడ్యూల్ని శ్రీలంకలో ప్రారంభించుకోనుందని సమాచారం. జులైలో మొదలు కానున్న ఆ సుదీర్ఘ షెడ్యూల్లో భారీ యాక్షన్ ఘట్టాల్ని తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. దీని కోసం ఈ చిత్ర బృందం లంకకు పయనం కావడానికి ముందు హైదరాబాద్ లో ఓ చిన్న షెడ్యూల్ని పూర్తి చేసే అవకాశమున్నట్లు తెలిసింది. 1967 నేపథ్యంలో ఓపీఎం అక్రమ వ్యాపారం కేంద్రంగా సాగే ఆసక్తికర కథతో ఈ యాక్షన్ థ్రిల్లర్ సిద్ధమవుతోంది. ఎన్టీఆర్ ఇందులో లూగర్ అనే శక్తిమంతమైన పాత్రలో అందర్నీ అలరించనున్నారు. ఆయన ఇందులో రెండు భిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది జూన్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, ఛాయాగ్రహణం: భువన్ గౌడ.




# చైతూ హిట్ థ్రిల్లర్ సిరీస్‌పై క్రేజీ బజ్

అక్కినేని యువ హీరో నాగ చైతన్య ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఒకవైపు భారీ థ్రిల్లర్ మూవీ 'వృష కర్మ'లో నటిస్తూనే, మరోవైపు తన కెరీర్‌లో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఓటీటీ సిరీస్ 'దూత' రెండో సీజన్‌కు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే అధికారికంగా ప్రారంభమైన 'దూత–2'పై రోజురోజుకు ఆసక్తికరమైన వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. దర్శకుడు విక్రమ్ కె కుమార్ తెరకెక్కించిన 'దూత' తొలి సీజన్ ప్రేక్షకులనుంచి అద్భుతమైన ఆదరణను సొంతం చేసుకుంది. హారర్, మిస్టరీ, థ్రిల్లర్ అంశాల కలయికతో రూపొందిన ఈ సిరీస్ ఓటీటీ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా, నాగ చైతన్యకు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో మంచి గుర్తింపును తీసుకొచ్చింది. ఇప్పుడు రెండో సీజన్ మరింత భారీస్థాయిలో తెరకెక్కనున్నట్లు సమాచారం.



# ఆకట్టుకుంటోన్న 'అనుమానపక్షి'

'డీజే టిల్లు' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిన దర్శకుడు విమల్ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సరికొత్త చిత్రం 'అనుమానపక్షి'. 'ఏ సైక్ ఖాస్టిక్ కామెడీ' అనేది ఉపశీర్షిక. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న జూలై 10న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రంలో రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ప్రిన్స్ సిసిల్, అనన్య, చరిత్, బ్రహ్మాజీ, రాశి, అజయ్, మస్త్ అలీ వంటి భారీ తారాగణం కీలక పాత్రల్లో మెరవనున్నారు. దర్శకుడు విమల్ కృష్ణ తన మార్క్ కామెడీ నరేషన్‌తో కథను ఎంతో క్రేజీగా మలిచినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. టీజర్‌లో హీరో ప్రతి విషయాన్ని భూతద్దంలో చూస్తూ అనుమానం పెంచుకుని దానివలన ఎదురైన పరిణామలు ఏంటి అనేది సినిమా కథ అని తెలుస్తుంది.
ఇక ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక, మేఘా చిలక, స్నేహ రాజేష్ జగ్తియాని, విహాన్ దాండ్, శ్రీచరణ్ మర్నేని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించగా, భరత్ లక్ష్మిపతి కో–ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. డీజే టిల్లులాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత విమల్ కృష్ణ నుండి వస్తున్న సినిమా కావడంతో, జూలై 10న విడుదల కాబోతున్న 'అనుమానపక్షి' బాక్సాఫీస్ వద్ద మరో పెద్ద సక్సెస్ అందుకోవడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అనుకుంటున్నాయి.

